"బాలా" మీకు నచ్చిన రంగులలో దుస్తులు మరియు
"రెయిన్ బో" "RAINBOW" అతి సున్నితమైన గుణగలదిగా
అనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by -
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St. Bombay-9

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 215

టెక్స్‌మో కాటాలు & మరియు
Phone 23-
Grams Texmo(e)
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్. విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 9-11-1965 THE ANDHRA PATRIKA MORNING ** 4 పుటలు : 8 పైసలు

కృష్ణాడెల్టాలో రెండవపంట : $1\frac{1}{2}$ లక్షల ఎకరాలకు తుంగభద్ర నీరు

ఢిల్లీలో ముఖ్యమంత్రుల ఒప్పందం: కె. ఎల్. రావు కృషి సఫలం

ప్రత్యామ్నాయంగా ఆంధ్రనుంచి మైసూరుకు 25 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా

న్యూఢిల్లీ, నవంబరు 8: లక్షనుంచి లక్షన్నర ఎకరాల సాగుకు అవసరమైన తుంగభద్ర జలాలను ఆంధ్రప్రదేశ్‌కు యివ్వటానికి, మైసూరు ప్రభుత్వం సమ్మతించింది.

ప్రత్యామ్నాయంగా 1966 లో జేసవికాలంలో మైసూరుకు 25 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది.

కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది.

కనీసం లక్ష ఎకరాలకు జలాలు సరఫరా అవుతాయి. జలాల సరఫరాలు గరిష్ఠ పరిమితి లక్షన్నర ఎకరాలు.

ప్రస్తుతం యిక్కడ ఉన్న ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమై తుంగభద్ర జలాల సరఫరాపై ఒప్పందానికి వచ్చారు. ఈ సమావేశం కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె.ఎల్ రావు ఆధ్వర్యాన జరిగింది.

రెండు విద్యుత్ కేంద్రాలను మూసివేయడం వలన 1966 లో వేసవి మాసాలలో మైసూరుకు విద్యుత్తు కొరత ఏర్పడుతుంది గనుక, ఆ మాసాలలో 25 మెగావాట్లు మేరకు విద్యుత్తును సరఫరా చేయటానికి ఆంధ్ర ప్రదేశ్ అంగీకరించింది.

తుంగభద్ర జలాలను విడుదల చేయటం వలన రాబోయే కాలంలో ఆంధ్రలో రెండవ పంట వేయ వీలవుతుంది.

మైసూరు రాష్ట్రంలో అదనంగా మూడున్నర లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల సదుపాయం కల్పించవలసి ఉన్నందున గతంలోలా ఈ ఏడు ఆంధ్రప్రదేశ్‌కు తుంగభద్రజలాల నీటిని సరఫరా చేయడం సాధ్యం కాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప గత నెల 18 వ తేదీన ఆంధ్ర శాసనసభలో చెప్పారు.

మామూలు ప్రకారం మామూలు పద్ధతులపైన నీటిని సరఫరాచేసే ఏర్పాటును కేంద్రప్రభుత్వం చేయనందినే, ఆంధ్ర ప్రభుత్వం అప్పుడంతా నాలుగు లక్షల ఎకరాలలో పంట పండించుకోవలసి తెలిపింది. ఈ నాలుగు లక్షలలోను రెండులక్షల ఎకరాలకు నాగార్జునసాగర్ నీరు వస్తుందని, తక్కిన రెండు లక్షల ఎకరాలకు తుంగభద్రనుంచి కావాలని రాష్ట్రప్రభుత్వం తెలియజేసింది.

ఈ విషయాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యంతో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చించారు. ప్రధానితో కూడా ఈ విషయాన్ని చర్చించగా, దీనిని పరిష్కరించమని అడుగు శ్రీ సుబ్రహ్మణ్యంను కోరారు. అక్టోబరు 30 న ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రులు, శ్రీ సుబ్రహ్మణ్యం మైసూరులో సమావేశం జరిపారు. తుంగభద్రలో గల నీటి పరిమాణాన్ని తేల్చవలసిందని ఆంధ్ర, మైసూరు యింజనీర్లను కోరారు. ఈ సమస్య ఈనెల 21 వ తేదీలోగా పరిష్కారం కాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

హంగేరి వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యులు ఈ నెల 4 వ తేదీన న్యూఢిల్లీకి వచ్చినప్పుడు హోటల్ ఎంపోరియంలో [illegible] వాణిజ్య శాఖామంత్రి శ్రీ మహాభాయిషా (ఎడమ నుంచి మూడవవారు) స్వాగతమిచ్చారు. ఎడమ నుండి మొదటివారు హంగేరీ వాణిజ్య ప్రతినిధివర్గం నాయకురాలు, హంగేరీ ఛుముపరిశ్రమ శాఖామంత్రి మదాం లోజా సెప్ హాగే.

రక్షణనిధి సేకరణలో బియ్యపుగింజ పాత్ర

జాంజగిర్, నవంబర్ 8 : భారతీయ రక్షణనిధికి ఒక బియ్యపుగింజ 81 రూపాయలను పంపాయించిపెట్టింది.

ప్రధాని శ్రీ శాస్త్రి ప్రవచించిన నినాదం 'జై జవాన్ జై కిసాన్' లోగింజమీద రాహిల్ అనే స్థానిక చిత్రకారుడు చెక్కాడు. ఆ గింజ వేలం వేయగా 81 రూపాయలకు అమ్ముడు పోయింది.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలు

67 వరకు జరగకపోవచ్చు

న్యూఢిల్లీ, నవంబరు 8 : కాంగ్రెస్‌సంస్థ ఎన్నికలు 1967 లో సాధారణ ఎన్నికలు జరిగే వర్షంతం జరగకపోవచ్చు.

పంచ్చ ఎన్నికలను విరివధికంగా వాయిదా వేయాలని నిన్న కాంగ్రెస్ కార్యవర్గం నిశ్చయించినప్పటికీ, సాధారణ ఎన్నికలకు ముందు పంచ్చ ఎన్నికలు జరపడం సాధ్యంకాదని, పైగా యిది నివేదికపై వచనని కూడా రాబోయే కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలోనివారు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

పౌరరక్షణలో తీవ్రతర శిక్షణ

నిర్వాసితుల పునరావాసానికి సందా అధ్యక్షతన ఉపసంఘం: రాష్ట్ర ముఖ్యమంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 8 :

జాతీయ పౌరరక్షణ దళంలో ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి, శత్రు ఆక్రమణ ప్రవేశకులను, విధ్వంసక చర్యలు జరిపే వారిని, పారాట్రూపర్లను ఎదుర్కొనేందుకు వారికి తీవ్రంగా శిక్షణ నివ్వాలని, నేడు జరిగిన సమావేశంలో, రాష్ట్ర ముఖ్యమంత్రులు స్థూలంగా ఒక అభిప్రాయానికి వచ్చారు.

ప్రస్తుతం వారివంతగానే పౌరరక్షణ ఏర్పాట్లు ఉన్నవని, అయితే శత్రుదాడులకు గురికాగల ప్రాంతాలలో వాటిని మరింత సమర్థం చేయవలసి వున్నదని వారు అభిప్రాయపడ్డారు.

కొన్ని ప్రాంతాలలోని ప్రజలందరినీ, ముఖ్యులను తేలికలున్న ఉద్దేశ్యాన్ని సమావేశం ఆమోదించలేదు. అయితే, ఈ ప్రాంతాలలో హెచ్చుగా జనులను అవసరమైనంత సంఖ్యలో చేర్చుకోవాలని, అయితే ఇది యోగంలో వారికి అవసరమైన శిక్షణ నివ్వాలని సమావేశం భావించింది. అంతేగాక, వారికి ఆయుధాలు, మందుగుండుసామగ్రి, సన్నాయి చేసి, దుర్రాకుణదారులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధంగా వుంచాలని కూడా సమావేశం భావించింది.

కేంద్ర పునరావాసశాఖామంత్రి శ్రీ మహావీర్‌త్యాగి మాట్లాడుతూ, పశ్చిమాన్నలోని నిర్వాసితులను పునరావాసం కల్పించటంపై ఒక ఉమ్మడి సూత్రం రూపొందించేందుకు రాజస్థాన్, పంజాబ్, జమ్మూ, కాశ్మీర్‌ల ముఖ్యమంత్రులతో దేశీయాంగమంత్రి శ్రీ నందా అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని సమావేశం నియమించింది.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, నవంబర్ 8

స్పాట్ ధర 27.35

ముగింపు ధర

రాబడి పన్ను రేటును ఇంకా తగ్గించే అవకాశం

కృష్ణమాచారి ప్రకటన: ఖర్చుపై పన్నును పటిష్ఠం చేయనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 8: రాబడిపన్ను సమాళ్ళను పెంచగల పరపడం ద్వారా, ఆ పన్ను రేటును మరింత తగ్గించే అవకాశం ఉంటుందని కామాభిమన్యులు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు చెప్పారు.

స్వాధీన ఆదాయంపై పన్నును తగ్గించవచ్చునని ఆయన సూచించారు. దాని ఖర్చు పన్ను మరికొంత పటిష్ఠం చేయవలసిన్నట్లు ఆయన వెల్లడించారు.

రాబడి పన్ను శాఖ కమిషనర్ల వార్షిక సమావేశాన్ని శ్రీ కృష్ణమాచారి నేడు ప్రారంభించారు. కంపెనీలపై పన్నుల క్రోడీకరణ ఊరో పరిశీలనలు సంబంధించిన ప్రశ్న మీద మాత్రాలు అధికంగా ఉంటాయని ఆయన అన్నారు.

ఆదాయాలపై కాని ఖర్చులపైన పన్ను విధించాలన్న వాదం సమంగానే ఉన్నదనీ, రెండింటినీ ఉపయోగించటమే ఏర్పడే పొదుపు సమాజానికి ఉపకరించగలదని, అందువల్ల సమాజం ఎవరిని సంపదించుకున్నదని కోరుతుందని అన్నారు. అసమమైన ఖర్చు సంఘంలో అసమానత్వ అనుచారి తీస్తుంది కనుక ఖర్చులు అధికంగా పెట్టాలన్నారు. ప్రభుత్వ వ్యయపర పన్ను ద్వారా అసమమైన ఖర్చుల విధానాలను రాబడులు కొనడాన్ని యీ సందర్భంలో అడుగుతారు కొందరు అని కృష్ణమాచారి పేర్కొంటూ, ఈ విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదన్నారు.

ప్రభుత్వం కావాలని ఖర్చు పెరగడం పన్ను రేటును తగ్గించివేయటం, దరిద్రులపైన ఇంత ఎక్కువ రేటు వేయడాన్ని పన్నుల పరాలు దుర్భరాలనిపించేటట్లు చేసి, ఆదాయ రాబడులను పూర్తిగా పరాలు అయ్యేటట్లు చూడాలని కమిషన్ నిర్ణయం కోరారు.

సమస్యలను ప్రధానం చేసుకుని సంబంధించిన కొత్త సభ్యాన్ని చదివినట్లుగా ప్రచారం చేయవలసిన. ఈ ప్రశ్నలుకూడ్లను రాబడిపన్ను శాఖ అధికారులు అనుమానంతో చూచారని శ్రీ కృష్ణమాచారి తెలిపారు.

—o:o—

గవర్నరు తానుపిళ్లై కేరళకు రాక

ప్రవేంద్రం, నవంబరు 8: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లై, ఆయన సతీమణి శ్రీమతి కాత్యాయిణి నేడిక్కడికి వచ్చారు. వీరు కేరళ రాష్ట్రంలో నాలుగు రోజులపాటు పర్యటిస్తారు.

టి. టి. కె. తో ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 8: వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు నేడు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకుని, అధ్యయన ఆహారోత్పత్తి కార్యక్రమం అమలు రాష్ట్రాలకు అవసరమైన ఆర్థిక సహాయం గురించి తొంభయిమంది తీసుకోవలసిన చర్చలు జరిపారు.

ఇతోధికంగా ఎరువులు కావాలని, డీజిల్ పంపుసెట్లు, గొట్టపు బావుల త్రవ్వకానికి అవసరమైన డ్రిల్లింగ్ రిగ్‌లు, ట్రాక్టర్లు మొదలైనవి కావాలని ముఖ్యమంత్రులు కోరారని కెయ్యూరీ.

పరిస్థితి క్లిష్టంగా ఉన్నదనట్లు, [illegible] సంపుసెట్లను పరిశీలన చేయవలసి ఉంటే పరిస్థితి ఉంటే పరిస్థితి కోసం పట్టుకోవాలని కేంద్ర ఆర్థికమంత్రి చెప్పారు.

దేశానికి మొత్తం 13 లక్షల టన్నుల ఎరువులు అవసరమనీ, అందులో సగం మాత్రమే దేశంలో ఉత్పత్తి అవుతున్నదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు. స్థానికంగా యిస్తున్న సహకారం నుంచి దిగుమతుల కొనుగోలు జరుగుతున్నదనీ, ఆ సహకారం అభివృద్ధిలో లోపాన్నవుతుందని అయన అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం నిలుపుదల

నాటో, సెంటో, సియాటో రాజ్యాలకు అమెరికా అభ్యర్థన: స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 8 :

పాకిస్తానుకు సైనిక సహాయం క్రింద అయుధాలను సప్లయి చేయరాదని నాటో, సెంటో సియాటో రాజ్యాలను తాము కోరామని అమెరికా భారత్‌కు చెప్పింది. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఇవాళ లోక్‌సభలో ఈ విషయాన్ని వెల్లడించారు.

పి. డి. బరూచా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్‌కు ఇంకా అయుధాలు సప్లయిచేయడం నిలిపివేయాలని అమెరికా అడిగినట్లు అయన చెప్పారు.

అమెరికా అయుధాలు ఎలాగైనా ప్రయోగించడాన్ని గురించి, అమెరికా ప్రభుత్వం ఇచ్చిన హామీలకు భిన్నంగా, అసలు అయుధాలను సప్లయిచేసిన రాజ్యాలపై ప్రయోగించకుండా చూడటం గురించి మేము అమెరికాతో మాట్లాడాం అని బరూచా తెలియజేశారు. ప్రశ్నించారు.

దాదాపు స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, ఈ విషయం అడిగినట్లు, అమెరికాలో, గట్టిగా చెప్పామన్నారు. అయితే భారత్‌పై దురాక్రమణ జరిగినప్పుడు అమెరికా అయుధాలను ప్రయోగించకుండా అమెరికా నిలిపివేయటం సాధ్యమయ్యేదా అని బరూచా అడిగారు.

భారత్‌కు అమెరికా గోధుమల సరఫరా

దీర్ఘకాలిక ఒప్పందం రుదిరే సూచన: లోక్‌సభలో సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 8:

పి. ఎల్ 480 క్రింద అమెరికా నుంచి గోధుమలను దిగుమతి చేసుకోవడానికి దీర్ఘకాల ఒప్పందం ఒకటి "జేసరతుగా" వీలయినంత త్వరలో కుదరగలదని తాను ఆశిస్తున్నానని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

దీర్ఘకాలిక ప్రాతి పదికపై పి. ఎల్. 480 క్రింద గోధుమలు దిగుమతి కాని పక్షంలో మనం కొంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందనీ, కొన్ని త్యాగాలను కూడా చేయవలసి వస్తుందనీ ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో దేశ ప్రజలందరూ ఎలాంటి త్యాగం చేయడానికయినా సిద్ధంగా ఉన్నారన్న విశ్వాసం తనకు కలదని ఆయన చెప్పారు.

శ్రీ ఏ. డి. మణి ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, మన వ్యవసాయ విధానాలను పునః పరిశీలించాలని అమెరికా కోరడం, మన వ్యవహారాలలో "జోక్యం కల్పించుకోవడం" కాదని తాను భావిస్తున్నానన్నారు.

ప్రస్తుత సంకల్పరానికి దీర్ఘకాలిక ఒప్పందాన్ని కుదుర్చుకోవాలన్న సమస్యను సంబంధించి మిషనోనిస్తున్నప్పుడు శ్రీ అర్జున్ అరోరా వ్యాఖ్యను ఆయన ఖండించారు.

శ్రీ రామారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "ఇందుకు సంబంధించిన వారితో నేను జరిపిన చర్చలను బట్టి పి. ఎల్. 480 క్రింద అమెరికాతో త్వరలోనే దీర్ఘకాలిక ఒప్పందం సాధ్యం కావచ్చునని అభిప్రాయం కలిగింది" అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఒక అమెరికన్ సంస్థ రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ నిర్మించడానికి చేసిన ప్రతిపాదనను భారత్ నిరాకరించినందువల్లనే అమెరికా దొంగదెబ్బతీయడన్న వాదాన్ని ఆహార మంత్రి తిరస్కరించారు.

"ఈ సందర్భంలో అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనకు అతిగా భాష్యం చెప్పుకోరాదు. ఎరువుల ఆహారోత్పత్తికి ముఖ్యమే. మనంఅమెరికన్ సంస్థ ప్రతిపాదన ఆమోదించి త్వరగా ఎరువుల ఉత్పత్తిని అధికం చేయడానికి ఏదైనా చర్యలు తీసుకొంటున్నామో అని అమెరికా రెచ్చగొడానికి ప్రయత్నిస్తున్నది. మనం కూడా దేశంలో ఎరువుల ఉత్పత్తిని పెంచుకోవాలనే అనుకుంటున్నాం" అని సుబ్రహ్మణ్యం వివరించారు.

ఆసియా దేశాలసభలో రష్యాకు స్థానం

న్యూఢిల్లీ, నవంబర్ 8 :

ఆసియా దేశాల సభలో సోవియట్ యూనియన్ పూర్తి సభ్యత్వ జోపు హోదాతో మొట్ట మొదటి సారిగా పాల్గొనబోతున్నది.

ఈ నెలాఖరున బ్యాంకాక్‌లో జరుగనున్న ఆసియా దేశాలకే పరిమితమయిన సమితి విద్య, సాంస్కృతిక సమావేశంలో సోవియట్ యూనియన్ పూర్తి సభ్యత్వదేశంగా పాల్గొంటుంది.

ఈ సమావేశపు కార్యవర్గపు సంఘం పారిస్‌లో జరిపిన తుదిసమావేశంలో భారత దేశం జరిపిన విశేషమైన కృషివల్లనే రష్యాకు స్థానం లభించబోతుంది. ఈ కార్యవర్గంలో 30 మంది సభ్యులు వున్నారు.

అధ్యక్షుడుగాక నిగిలిన 29 మంది సభ్యులలో 23 మంది రష్యా పాల్గొనాలని భారతదేశపు ప్రతినిధి శ్రీ ప్రేమ్‌కృపాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు. బ్యాంకాక్‌లో జరుగనున్న ఆసియా దేశాల విద్యామంత్రుల సభలో పూర్తిసభ్యత్వ దేశంగా పాల్గొనాలని రష్యాను ఆహ్వానించాలని శ్రీ ప్రేమ్‌కృపాల్ తమ తీర్మానంలో పేర్కొన్నారు. అమెరికా, బ్రిటన్, జపాన్, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, బ్రాజిల్, ఇజ్రాయిల్ దేశాలు వోటింగులో పాల్గొనలేదు.

ఆసియాదేశాలు ఒక ప్రముఖ సమావేశంలో తమకు స్థానం కల్పించటానికి కృషిచేసినందుకు యీ కార్యవర్గంలోని రష్యా ప్రతినిధి శ్రీ అలెగ్జాండర్ పాట్రిచ్ భారతదేశానికి కృతజ్ఞత తెలియజేశారు.

బ్యాంకాక్‌లో నవంబర్ 22 నుండి 29 వరకు జరిగే యీ సమావేశంలో ఆసియా దేశాల విద్యామంత్రులు పాల్గొంటున్నారు.

భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాను కార్యభారం ఎక్కువగా వున్నందున ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్, విద్యాసంఘంలో సభ్యుడయిన శ్రీ పయుబడుబ్ భారత ప్రతినిధులుగా పాల్గొనగలరని తెలుస్తున్నది.

భారతదేశం ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా వోటుచేసిన దేశాలలో ఆఫ్‌ఘనిస్థాన్, బర్మా, కంబోడియా, యిండోనేషియా, ఇరాన్, జపాన్, మలేషియా, నేపాల్, పాకిస్తాన్, టర్కీ, థాయ్‌లాండ్, వియత్నాం అమెరికా దేశాలు వున్నాయి.

378 మంది పాక్ సైనికుల వధ

లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8 : పొరుగునున్న ప్రాంతంపైన తర్వాత 378 మంది పాకిస్తానీయులు హతులయినట్లు జరిగినదని రక్షణ మంత్రి శ్రీ యశ్వంత్ రావు చవాన్ లోక్‌సభలో చెప్పారు.

అదేకాలంలో 262 మంది భారతీయులు మరణించారని అయన వెల్లడించారు.

గోవా మంత్రివర్గంపై అధికారపక్ష సభ్యులచే అవిశ్వాస తీర్మానం

పనాజీ, నవంబరు 8: శ్రీ బండోడ్కర్ నాయకత్వంలోని గోవా మంత్రివర్గంపై అధికార పక్షానికి చెందిన సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. అధికార పక్షానికి చెందిన సభ్యులు ఆరుగురు ఇప్పటికే పార్టీ నాయకుడి పదవికి రాజీనామా చేసి, ఆ పదవికి అయిదుగురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఈ నెల 11 వ తేదీన ఎన్నిక జరుగుతుందని ప్రకటించారు.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. కార్తీక శుక్ల పూర్ణిమ 1965 నం. నవంబరు 9 మంగళవారం మంగళ॥ పూర్ణిమ : ఉ. 9—32 ; భద్ర : సా. 4—39 ; వర్జ్యం : తె. 4—37 మొదలు.

1965 సం. నవంబరు 10 బుధవారం బుధ॥ పాడ్యమి : ఉ. 9—5 ; కృత్తిక : సా. 4—40;సే. వర్జ్యం: ఉ. 6-15 వరకు. తిరిగి వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. కార్తీక శుక్ల పూర్ణిమ
మంగళవారం

ప్రధానికి తులాభారం

—o:o—

బంగారపు బాండ్లలో 5 వేల తులాల బంగారం పెట్టాలని తిరుపతి దేవస్థానం బోర్డువారు నిర్ణయించారు. ఆ బంగారం వేంకటేశ్వరస్వామిది. ఆ బంగారాన్ని ఆవలంగా బాండ్లలో పెట్టకుండా ఇంకో కార్యక్రమాన్ని తలపెట్టారు. "తమ ప్రియతమనాయకుడైన" ప్రధాని శ్రీ శాస్త్రిని ఆ బంగారంతో తూచి దానిని బంగారపు బాండ్లలో పెట్టాలని అనుకొన్నారు. అయితే ఆ తిరుమాత ఇక్కడ ఇంకో పేచీ వచ్చింది. క్రిందటి నెలలో దేవస్థానం బోర్డువారు బంగారపు బాండ్లలో ఈ 5 వేల తులాల బంగారం పెడదామని నిర్ణయించారు. ఇప్పుడు ఆ బంగారంతోనే ప్రధాని మంత్రిని తూచి, తులాభారం వేసి ఇస్తే లాభం ఏమి ఉంది? ప్రధాని ఆ 5 వేల తులాలకన్నా ఎక్కువ తూగక పోవచ్చు. కాబట్టి మొదట అన్న మాట తప్పినట్టు కాగలదన్న సంశయం వచ్చింది. అంతేగాక దేవస్థానం బోర్డు అధ్యక్షులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజుగారుకూడా ఇట్లా పూర్వం వాగ్దానం చేసిన 5 వేల తులాల బంగారంతోను ప్రధానికి తులాభారం జరిపితే ముఖ్యమంత్రి కోరిక నెరవేరినట్లు కాదు కాబట్టి ఈ తులాభారానికి ఇది వరకు బాండ్లకు ఇస్తామన్న 5 వేల తులాల బంగారం కాక, అదనపు బంగారంతో ప్రధానికి తులాభారం పట్టి ఆ బంగారాన్ని కూడా ఇస్తామని తెలియజేశారు.

బంగారపుబాండ్లలో పీలయినంతవరకు వేంకటేశ్వరస్వామి బంగారం పెడితే మంచిది కానీ నష్టం లేదు, అయితే ఈ తులాభారం పద్ధతి ఈ మధ్యలో ఏమిటో అన్నదే ఒకటి ఆలోచనకు గురికావలసిన విషయం అవుతున్నది. ప్రధాని మంత్రి అంటే దేశంలో ఎవ్వరికీ అగౌరవం లేదు. దేశానికి ఆయన అపారమైన సేవ చేశారు. దేశం అతికష్టమైన గడ్డుస్థితిని ఎదుర్కోవలసి వచ్చినప్పుడు అద్భుతమైన నాయకత్వాన్ని ప్రదర్శించి, దేశం ఐకమత్యాన్నే గాక, గౌరవాన్ని కూడా కాపాడారు. అందుకు దేశం ఆయనకు ఎల్లకాలం కృతజ్ఞతపై వుంటుంది.

అయితే భక్తులు భగవంతుడైన వేంకటేశ్వరునికు బ్రొమ్మల రూపంలో చక్కెరబిళ్ళ బంగారం పలంతో తులాభారం తూగడానికి ఆయన అంగీకరిస్తారా అన్న విషయం ఇక్కడ వుంది. అంటే గాక భగవంతునకు తాము సమర్పించిన బంగారపు కానుకలతో ఎంతి గొప్పవాడైనా మానవునకు తులాభారం పట్టడానికి నిశ్చయించి నప్పుడు భక్తకోటి మనస్సు ఎట్లా ఉంటుందో కూడా దేవస్థానం వారే గాక, ముఖ్యమంత్రి ప్రభృతులు కూడా ఆలోచించవలసి వుంటుంది.

అసలు ఈ రకం తులాభారాలు అన్నది ప్రజాస్వామ్యయుగానికి, లౌకిక రాజ్యాంగ పద్ధతులకు అనుగుణమా అని కూడా ఆలోచించుకోవాలి. ఏదో ఒక ఊహ తట్టిందని, అది బాగా ఉన్నదనుకొని, దానిని అచరించడం పద్ధతి కాదు. ఈ తులాభారం అన్నది పుణ్యకార్యం అని సందర్భంలో వినిపిస్తున్నది. సత్యభామ తన భర్త శ్రీకృష్ణునికి, ఆ వ్రతం సందర్భంలో దానంచేసి, తిరిగి పొందడానికి అయిన ఎత్తు బంగారం తూచి ప్రతి గ్రహీతలకు యిస్తుంది భక్తను తిరిగి సొంతమవుతుంది. ఆ తరువాత చరిత్రలో ఈ తులాభారం తులాపురుషదానంగా ప్రసిద్ధికి వచ్చింది. రాజులు తమ యెత్తు బంగారంతో తూచి, దానిని దానం చేసేవారు. అట్లా చేయడం పుణ్యానికి, ఉత్తమ గతులు కలగడానికి సాధనమని వారు భావించారు. రాజకీయపు రాజ్యాంగంలో అది బాగానే ఉంటుంది అనుకొన్నా, ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలో, లౌకిక రాజ్యాంగ ధర్మంలో సబబుగా ఉంటుందేమో ఆలోచించుకోవలసి ఉంది.

అంతేగాక, ఇప్పుడు ప్రధానికి తులాభారం పట్టడంలో తిరుపతి వేంకటేశ్వరుని బంగారాన్ని వినియోగించుకోవడం ఉచితమేమో కూడా పరిశీలన చేసుకోవలసి ఉంటుంది తిరుపతి దేవుని ఆశీర్వాదంతో ఆయనకు చెందిన బంగారం ఎంతైనా బంగారపు బాండ్లలో పెట్టవద్దని పైనే పేర్కొనడం జరిగింది. ఇట్లాగాక ప్రధాని మంత్రికి తులాభారం ఉత్సవం జరపక తప్పదన్న భావమే పెద్దల మనస్సులలో స్థిరపడి పుణ్యమైతే, దేవుని బంగారంతో గాక తమకు చెందిన బంగారంతో చేస్తే పుణ్యం, పురుషార్థం రెండూ కలిసి వస్తాయి

దేవుని బంగారాన్ని తులాభారం కోసం వినియోగించాలన్న అర్థవాదం కూడా అప్పుడప్పుడు వుండదు.

—:o:—

గౌహతిలో పడగండ్ల వాన

పంట చేలకు, ఆస్తికి తీవ్రనష్టం

గౌహతి, నవంబరు , 7 : గత రాత్రి గౌహతి, దాని పరిసర ప్రాంతాలలోను, అస్సాం దిగువ జిల్లాలలోను ఒక అరగంట సేపు ప్రచండమైన పడగండ్ల వాన కురిసింది. అనేక పూరి గుడిసెలకు, పంట చేలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

గౌహతి నగర శివార్లలో ఈ పడగండ్ల వానవల్ల అనేక గుడిసెలు బాగా దెబ్బ తిన్నవి. తర్వాత కురిసిన భారీ వర్షంవల్ల పల్లపు ప్రాంతాలు అనేకం మునిగిపోయినై విద్యుత్ సరఫరా నిలిచిపోయి, నగరంలో కొన్ని చోట్ల మామూలు పనులకు అంతరాయం కలిగింది.

దిగువ అస్సాం జిల్లాలలో బాగా నష్టం కలిగిందని అచ్చటినుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది. అనేక గ్రామాల్లో ఆస్తి నష్టమేకాక, కోతకు తయారుగా ఉన్న చేలు బాగా దెబ్బతిన్నవని తెలుస్తోంది. ధుబ్రీజిల్లా అంతటా పంటచేలు, కూరగాయలతోటలు బాగా పాడైపోయాయని తెలుస్తోంది. ఆస్తి నష్టంటూడా బాగా సంభవించింది.

ఇండొనీసియాలో ఆర్థిక సంక్షోభం ప్రమాదం

తమ సొమ్మును విదేశాలకు తరలించడానికి 150 లక్షల మంది చైనీయుల తీవ్రయత్నం

జకర్తా, నవంబరు 8 :

ఇండొనీసియాలోని 15 లక్షల మంది చైనీయులు తమ సొమ్మును ఇతర దేశాలకు తరలించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు, దీనితో అమెరికన్ డాలర్కు అనధికార మారకపు విలువ విపరీతంగా పెరిగిపోయింది.

ఈ 15 లక్షలమంది చైనీయులకు పెకింగ్ పాసుపోర్టులు ఉన్నాయి. వీరిలో అధిక సంఖ్యాకులు ఇండొనీసియాలోని వివిధ ప్రాంతాలలో వాణిజ్యం చేస్తున్నారు.

అమెరికా డాలర్కు ప్రస్తుతం బ్యాంకులో అధికారపూర్వకంగా మారకపు విలువ అయిదువేల రూపాయలు ఉన్నది. అయితే చైనీయులు తమ సొమ్మును ఇతర దేశాలకు చేరవేయడానికి ప్రయత్నించడంతో ఈ విలువ అనధికారయుతంగా 20 వేల రూపాయల వరకుకూడా పెరిగిపోయింది. అనధికారపూర్వకమైన మారకపు రేటు మున్ముందూ ఇంత అధికంగాలేదు.

ఇండొనీసియాలో వాణిజ్యం సన్నగిల్లతోంది. దేశ వాణిజ్యంలో 80 వంతులు చైనీయుల చేతులలో ఉంది. ప్రజలలో ఏర్పడిన చైనా వ్యతిరేక భావం 1963 మే లోపల తీసిన రూపాన్ని రద్దుచేసిన పక్షంలో తమ సొమ్మును భద్రంగా ఉంచుకొనడానికి చైనీయులు శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారు.

అక్టోబరు ఒకటవ తేదీన జరిగిన తిరుగుబాటులో చైనా మద్దతు కలదని, తిరుగుబాటుదారులు అధికారాన్ని హస్తగతం చేసుకొనడం కోసం చైనా వారికి ఆయుధాలను, సొమ్మును సమకూర్చినదని, ఇండొనీసియా ప్రజలు క్రమేపీ గుర్తించడంతో చీనాలో చైనాట్లు వ్యతిరేకత నానాటికీ తీవ్రమవుతున్నది.

కమ్యూనిస్టుపార్టీ రద్దుకు సుకర్నో యోచన

అక్టోబరు ఒకటవ తేదీన తిరుగుబాటులో జోక్యం ఉన్నందుకు గాను ఇండొనీసియా కమ్యూనిస్టుపార్టీని రద్దు చేయాలని అధ్యక్షుడు సుకర్నో యోచిస్తున్నాడు.

ఈ విషయాన్ని ఆయన మొన్న బోగోర్లో జరిగిన మంత్రివర్గ సమావేశంలో స్పష్టంచేశారు. రికార్డు చేయబడిన సుకర్నో ప్రసంగాన్ని మొన్నరాత్రి రేడియోలో ప్రసారం చేశారు.

ప్రస్తుత పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొని వచ్చేందుకు ప్రయత్నించే ఇతర రాజకీయ పక్షాలను కూడా తాను నిషేధించగలనని అధ్యక్షుడు సుకర్నో హెచ్చరించారు.

విదేశాంగమంత్రి డాక్టర్ సుబంద్రియో "సమర్థుడైన వ్యక్తి" అని శ్రీ సుకర్నో ప్రకటించారు. డాక్టర్ సుబంద్రియోకు తిరుగుబాటులో జోక్యం ఉన్నదని కొందరు ఆరోపించారని, ఆ కారణంగా ఆయనను పదవినుంచి తొలగించాలని వారు కోరారని, కాని తాను డాక్టర్ సుబాంద్రియోను పదవి నుంచి తొలగించడమనేది శ్రీ సుకర్నో అన్నారు.

నెహ్రూ జయంతి

కాంగ్రెసు సంఘాలకు ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 7 : నవంబరు 14 నెహ్రూ జయంతిని, నవంబరు 17 లాల్ బహదూర్ శాస్త్రి ఆత్మార్పణ దినమును, సముచిత పద్ధతిలో జరపాలని దేశంలోని అన్ని కాంగ్రెసు సంఘాలకు, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. పాలిరుగ్, ఏడిగా జారీ చేసిన రెండు సర్క్యులర్లలో అదేశించారు.

ఇంతవరకూ ఆచారంగా వస్తున్నట్లే, శ్రీ నెహ్రూ జయంతి నవంబరు 14 పండితి బాలల దినోత్సవంగా జరుపుకోవాలని సూచించారు. బాలల సభలు ఏర్పాటు చేయాలని, కీ. శే. శ్రీ నెహ్రూ ప్రతిజ్ఞను పునస్మరించి, ఆ ఆశయానికి అంటిగా జీవితాలను పునరంకితం చేయాలని, ఈ సర్క్యులర్లో వివరించారు.

శ్రీ లజపతిరాయ్ ఆత్మార్పణ జరిపిన తేదీ, నవంబరు 17 స్వాతంత్ర్య సమర వీరుల త్యాగ సంస్మరణ దినంగా జరుపుకోవాలని రెండవ సర్క్యులర్లో పేర్కొన్నారు. బహిరంగసభలు జరిపి ఒక్కే క్యము,పరిరక్షణలకు తిరిగి దీక్ష తీసుకోవాలని లాలా లజపతిరాయ్ సేవలను త్యాగాలను ప్రజలకు ఎరుక పరచాలని, ఈ నాడు అట్టి త్యాగాల అవసరం ఎన్నోరెట్లు అధికం అయిందని అందరూ గుర్తించేట్లు ప్రయత్నించాలని వివరించారు

ప్రధాని శాస్త్రి ప్రబోధించిన "జైకిసాన్, జైజవాన్" నినాదం, ప్రాముఖ్యం ఆ నాడు అందరికీ అర్థమయ్యేట్టు ఈ సభలో వివరించాలన్నారు.

సభలు - సమావేశాలు

విజయవాడ, నవంబర్ 8 : 10వతేది ఉదయం 10—30 లకు విజయవాడ దుర్గా అగ్రహారములో ది ఫ్రండ్సు ఆటో మొబైల్ మెకానికల్ ఇంజనీరింగు ఇండస్ట్రియల్ కో—ఆపరేటివ్ సొసైటీ (లిమిటెడ్)కి, వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రాదేశిక జాయింట్ డైరెక్టర్ కె. డి. ఆస్తానా (ఎల్. టి. ఎం) ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ పేట బాపయ్య (ఎం. ఎల్. ఎ) సభకు అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్ర ఎం. ఎస్. సి. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 8 : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఈ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో జరిగిన ఎమ్ ఎస్ సి పరీక్షలలో కృతార్థులైన అభ్యర్థుల నెంబర్లు ప్రకటిస్తున్నాం.

ఎం ఎస్సీ. డిగ్రీ

ప్రిలియస్ ఫైనల్

జర్మన్లో కృతార్థులు : 127 29 30 31 32 33 34 35 36 37 38 39 40 43 44 47 48 49 50 52 53 54 55 56 57 58 59 60 61 62 65 66 67 68 69 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 87 88 89 90 91 92 94 95 96 97 98 99 200 01 03 04 05 06 07.

ఎం. ఎస్సీ (టెక్) అప్లయిడ్ ఫిజిక్సు

జర్మన్లో కృతార్థులు : 208 09 10 11 12 13 14 18 19 20.

జియో ఫిజిక్సు

జర్మన్లో కృతార్థులు : 221 23 24 25 26 27 28 29 30.

మెటీరియాలజీ, ఓషనోగ్రాఫీ

జర్మన్లో కృతార్థులు : 231 32.

అప్లయిడ్ జియాలజీ

జర్మన్లో కృతార్థులు : 233 34 35 36 37 38.

—:o:—

ఉపాధ్యాయుల భత్యాలు

రాష్ట్ర వేతన సంఘానికి హీరాలాల్ పట్వారీ విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 7 : ఆంధ్ర ప్రదేశ్లోని ఉపాధ్యాయులకు, కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానమైన కరువు భత్యం, ఇంటి అద్దె, పింఛన్ సేటరీ భత్యం సిఫార్సు చేయ వలసిందిగా ఆంధ్రప్రదేశ్ వేతన నిర్ణయ సంఘాన్ని అఖిల భారత ప్రాథమికోపాధ్యాయుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ హీరాలాల్ పట్వారీ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా జీతాల స్కేళ్లు పుచ్చుకుంటూన్న ఉపాధ్యాయులకు నిష్పక్షం కలిగించరాదని కూడా శ్రీ పట్వారీ కటక్ నుంచి పంపిన ఒక తంతిలో కోరారు. కటక్లో అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల సంఘాల కార్యకర్త సభ్యులు రాష్ట్ర సంఘాల ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

—:o:—

కేంద్రశాఖల మధ్య అనవసరమైన కఠిన వైఖరి

సుబ్రహ్మణ్యం విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 7 : కేంద్రప్రభుత్వ శాఖల మధ్య జరిగే వ్యవహారాలలో అవసరమైన కఠిన వైఖరి పర్యవసానాలు గోచరమవుతున్నదని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కేంద్రంలో ప్రతి శాఖ కొన్ని హద్దులు ఏర్పరచుకుని ఆ మేరకు తానే రాజుగా భావించుకుంటున్నదని, ఇతరుల జోక్యాన్ని సహించటంలేదని దేశంలో ఆహారోత్పత్తికి సాధనాలు అనే పదప్పులో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

శాఖలు అనుసరించే ఇటువంటి కఠిన వైఖరి తొలగిపోవాలి. వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవలసివస్తున్నాయి అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈచదప్పులో కేంద్ర మంత్రులు డా. కె. ఎల్. రావు, శ్రీ ఎస్. కె. డే పాల్గొన్నారు.

—:o:—

కలకత్తాలో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శన

కలకత్తా, నవంబర్ 7 : భారత్ — పాక్ సంఘర్షణ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిపట్ల నిరసన తెలుపుతూ, కలకత్తాలోని బ్రిటిష్ రాయబార హైకమీషనర్ కార్యాలయం ముందు సుమారు రెండువందలమంది విద్యార్థులు విప్ల ప్రదర్శన జరిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

విద్యాప్రవీణ, భాషా ప్రవీణ ఫలితాలు

వాల్తేరు, నవంబరు 8 : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఈ సంవత్సరం సెప్టెంబరు మాసంలో జరిగిన హోరియంటల్ టైటిల్ పరీక్షలలో దిగువ నెంబర్లుగల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

విద్యాప్రవీణ ప్రిలిమినరీ

ఎవరూ లేరు.

విద్యాప్రవీణ ఫైనల్

మొదటి తరగతి : ఎవరూ లేరు.
రెండవ తరగతి : 31 మాత్రమే.
మూడవ తరగతి : ఎవరూ లేరు.

భాషాప్రవీణ ప్రిలిమినరీ

పూర్తి పరీక్షలో కృతార్థులు : 4 91 121 124 127.

తెలుగులో మాత్రమే కృతార్థులు : 3 5 6 39 40 41 72 74 75 76 77 95 118 125 128 131 186 208 209 239.

ఒరియాలో మాత్రమే కృతార్థులు: 244 మాత్రమే.

సంస్కృతంలో మాత్రమే కృతార్థులు: 2 8 9 12 14 37 42 80 81 93 96 122 123 126 133 135 138 212.

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.
7 92ఎ 92బి 112 132ఎ 211 243 253

భాషాప్రవీణ ఫైనల్

మొదటి తరగతి : ఎవరూ లేరు.
రెండవ తరగతి : ఎవరూ లేరు.
మూడవ తరగతి : 83 113 139 214 215.

తెలుగులో మాత్రమే కృతార్థులు : 16 47 141 142 143 217 219 260 261 262.

హిందీలో మాత్రమే కృతార్థులు : 145 మాత్రమే.

సంస్కృతంలో మాత్రమే కృతార్థులు : 85ఎ 99 140 148 152 192 216 218 220 221 265.

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.
146 259 267

భాషాప్రవీణ కోర్సుకు అడ్మిషన్ ఎరీక్షు

18 19 21 27 28 36 49 52 55 56 57 59 66 87 101 102 104 105 106 107 108 109 110 111 154 155 160 161 164 165 167 169 170 173 175 177 179 197 199 202 203 204 205 222 223 224 225 226 227 231 232 269 270 271 273 275 278 280 281 283 286 287 290 291 292 293 295 296 301 302 303 307 312 314 316 317 318ఎ 319.

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.
68 90 107ఎ 171 272 274 277 285 288 298 308 318బి 319ఎ

చట్టంలో ఏర్పాట్లకంటే సత్సంప్రదాయాలు మేలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపక సంఘ సభలో మంత్రి చెన్నారెడ్డి ఉద్ఘాటన

విశాఖపట్టణం, నవంబర్ 8 : దేశంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అధ్యాపకులు నిర్వహించ దగు పాత్ర ప్రాముఖ్యం వానాటికీ ఎక్కువ అవుతున్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి ఈ శని వారం ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపక సంఘ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ అన్నారు.

అధ్యాపక సంఘం అధ్యక్షుడు డా. ఎస్. సుబ్బారెడ్డి మంత్రికి స్వాగతం చెబుతూ, విశ్వవిద్యాలయాలకు స్వయం పరిపాలనాధికారం ఉండాలనీ, బయట వారి జోక్యం లేనప్పుడే సృజనాత్మకమైన కృషి జరిగే వీలు ఉంటుందనీ, శాఖలు అధ్యాపకుల స్థాయిలో విజ్ఞమైన వ్యయం నిర్ణయాధికారం ఉండాలనీ అన్నారు.

పరిశోధనకు అభ్యర్థులను ఎన్నిక చేసుకొనటంలో కొన్ని అవాంఛనీయ పద్ధతులను అవలంబించటం జరుగుతున్నట్లు డా. రెడ్డి ఆలోచించారు. దీనివల్ల విద్య విషయకమైన విలువలు అంతమయ్యే అవకాశం కలదని ఆయన హెచ్చరించారు.

విద్య విషయకమైన దృష్టితో చూచినప్పుడు కనిపించే దురాచారాలను నివారించేందుకు ప్రభుత్వం ఏమైనా రక్షణలు కల్పిస్తోందా ? అని డాక్టర్ రెడ్డి ప్రశ్నించారు. విశ్వవిద్యాలయం తాలూకు వివిధ విభాగాల మధ్య ఉండదగు అంతర్ సంబంధాలను స్పష్టంగా నిర్వచిస్తూ, విశ్వవిద్యాలయ చట్టాన్ని మరింత సమగ్రంగా రూపొందించాలని ఆయన సూచించారు. శాఖాధిపతుల పదవులు ప్రధానాధ్యాపక పదవి కొన్ని విదేశ విశ్వవిద్యాలయాలలో ఏలా అందరికీ లభించేట్లు చెయ్యాలని కూడా డా. సుబ్బారెడ్డి కోరారు.

డా. చెన్నారెడ్డి మాట్లాడుతూ, సమాజంపై అధ్యాపకుని ప్రభావం చాలా హెచ్చుగా ఉంటుందనీ, ఏ సమాజం అధ్యాపకుణ్ణి నిర్లక్ష్యం చేయ జాలదనీ చెప్పారు. అధ్యాపకుణ్ణి కించ పరిస్తే సమాజానికి తీవ్రమైన దెబ్బ తగులుతుందని కూడా అన్నారు.

విశ్వవిద్యాలయ చట్టాన్ని మరింత సమగ్రమైనదిగా తీర్చి దిద్దాలంటూ డా. సుబ్బారెడ్డి చేసిన సూచనకు ప్రత్యుత్తరమిస్తూ, చట్టంలో వ్యర్థమైన దీర్ఘాట్లు కల్పించుకొనటం కంటే ఉత్తమ సంప్రదాయాలను పెంపొల్పు కొనటం ఉత్తమమనీ, ఆ సంప్రదాయాలు రాజ్యాంగ బద్ధమైన భద్రతల కంటే మరింత బలీయమైనవిగా ఉంటాయనీ డా. చెన్నారెడ్డి చెప్పారు.

మంత్రి తమ ప్రసంగంలో భారత—పాక్ పోరాటం ప్రసక్తి కూడా తెచ్చారు. మనం అన్ని రకాల ఇబ్బందులకు సిద్ధమై మనకు విజయాలు సమకూర్చిపెట్టిన జవానులకు తోడ్పడేందుకు ప్రయత్నించాలన్నారు.

(స్వ. వి)

—:o:—

దేవుడమ్మ ఊరేగింపు : బాణసంచా రాల్పు

ఇద్దరికి ప్రమాదం

రాజమండ్రి, నవంబర్ 7 : భక్తులు దేవుడమ్మను రాజమండ్రిలోని భక్తులు గౌరవ పురస్సరంగా ఊరేగించి శ్రద్ధానంద పుట్టము గోదావరి రేవు చేరిన సమయంలో ఊరేగింపుతో బాటు కాలుస్తూ ఉన్న బాణసంచా చువ్వలు ఒక పిల్లవాని కాలుకూ, మరొక మహిళకు తలపైన పడి ప్రమాదం కలుగచేసిన సంఘటన గత రాత్రి 8 గంటలకు సంభ్రమం కలిగించింది. చేరువనున్న డాక్టర్ వద్దకు వారిని తీసుకు వెళ్ళి ప్రథమ చికిత్స చేయంచగా వారు కులాసాగా ఉన్నట్లు తెలిసింది.

ఈ రోజు ఉదయం మంత్రి శ్రీ నరసింహారావు గారిని అర్బన్ మహాసభ సందర్భంలో ఊరేగించినప్పుడు కూడ బాణ సంచాల్పటం చూచి—చాల మంది దాధ్యులైన పెద్దలు యిట్టి అదంబరాలా వేడుకలా ప్రమాద భరితం గనుక ప్రభుత్వం నిషేధించాలని అభిప్రాయం వెలిబుచ్చారు.

(స్వ. వి)

విద్రోహచర్యలకై పాత నేరస్తుల సమీకరణ

కాశ్మీర్లో పాక్ దుశ్చర్యలను నిరూపించే సాక్ష్యాధార పత్రాలు లభ్యం

న్యూఢిల్లీ, నవంబర్ 8 :

జమ్మూ, కాశ్మీర్లో అక్రమంగా ప్రవేశించి విధ్వంసక కార్యలు, గృహదహనాలు, దోపిడీలు సాగించిన విద్రోహ మూకల లోనివారు పాకిస్తాని జాలీయులేనని, పాక్ ప్రభుత్వమే వారిని సమీకరించి శిక్షణ ఇచ్చి, ఆయుధాలను సమకూర్చి భారత భూభాగంపైకి ఎంపిందని నిస్సంశయంగా ఋజువు చేసే పత్రాలతోబాటు ఒలవత్తరమైన మరికొన్ని సాక్ష్యాధారాలు ఇప్పుడు భారత ప్రభుత్వానికి లభించినాయి

ఈ విధంగా సమీకరించబడిన పాకిస్తానీయులలో ప్రత్యేకంగా అత్యాచారాలను చేయుటానికై జైళ్ళలో, హింసలు, దొంగలు మొదలైన నేరస్థులు కూడా కొందరు ఉన్నట్లు ఆ పత్రాల వల్ల వెల్లడైనది. పాక్ విద్రోహులలో ఒక పటాలానికి నాయకత్వం వహించిన మేజర్ నజీర్ అహమద్ఖాన్ సియాల్కోట, అయాల్పూర్, నారోవాల్ పట్టణాల న్యాయాధికారులకు వ్రాసిన లేఖలు ఏనుకు లభించాయి. విద్రోహ మూకలలో "ప్రత్యేక చర్యల నిర్వహణకై" చేర్చుకొన్న నేరస్థులపై వివరణను నిలువుదల చేయవలసిందిగా ఆ న్యాయాధికారులను ఈ పాక్ సైన్యాధికారి కోరాడు.

కొందరు నేరస్థులపై జరుపుతున్న దర్యాప్తును కూడా నిలిపివేయవలసిందిగా ఈ సైన్యాధికారి జఫర్వాల్ పోలీసు అధికారికి మరొక లేఖ వ్రాశాడు.

అయితే పాకిస్తాన్లోని తదితర పర్గాల ప్రజలు వలనే, ఈ పాత నేరస్థులకు కూడా తమ ప్రభుత్వం తలపెట్టిన దురాక్రమణలో ఏ మాత్రం ఆసక్తి లేదు. మహమద్ షఫీ అనే నేరస్థుడు విద్రోహులకు నుంచి తప్పించుకు పోవాడు. అతనికు ముందు అలనిపై నేరవిచారణను నిలిపి వేయవలసిందని లేఖ ప్రాసిన మేజర్ నజీర్ అహమద్ఖాన్ తిరిగి న్యాయాధికారులకు మరో లేఖ వ్రాస్తూ షఫీపై నేరవిచారణను పునఃప్రారంభం చేయవలసిందని కోరాడు. సియాల్కోట పోలీసు సూపరింటెండెంట్కు ఒక లేక వ్రాస్తూ షఫీ దళంలో నుంచి తప్పించుకు పోయాడనీ, ఈ విధ్వంస చర్యలను గూర్చి అతనికి కొంత సమాచారం తెలుసు కనుక నిర్బంధంలో ఉంచవలసిందని ఈ పాక్ సైన్యాధికారి కోరాడు.

పాక్ విద్రోహ మూకలలో ఒక పటాలమైన వాజిర్ బలగానికై పాక్ ప్రభుత్వం ఖర్చు పెట్టిన ధనాన్ని గూర్చి తెలిపే రహస్య పత్రాలు కూడా లభించాయి. ముర్రీ ప్రాంతంలోని పాక్ సైనిక కార్యాలయం ద్వారా ఈ ధనాన్ని చెల్లించినట్లు తేలుతున్నది. కచ్ కాల్పుల విరమణ ఒప్పందం అమలులోనికి వచ్చిన కొంది కాలానికే విద్రోహమూకల సమీకరణ జరిగినట్లు తెలిసింది. ఈ దళానికి వేతనాల క్రింద 1965 జూలైలో 3390 రూపాయలు ఆగస్టులో 3510 రూపాయలు చెల్లించారనీ, విద్రోహుల సెంసరి వేతనం 120 నుంచి 150 దాకా ఉన్నదనీ, తెలిసింది. ఆ దళానికి చెందిన విద్రోహులు తమకు వేతనాలు సుట్టేసట్లుగా సంతకాలు చేసిన పట్టికలు కూడ మనకు లభించాయి. ఈ దళానికి చెందిన వారు పర్సను పాకిస్తాన్లోని దాస్కా, పాకర్గాడ్, నారోవాల్, ప్రాన్సూర్, సియాల్కోట ప్రాంతాలకు చెందినవారు.

లోగడ పట్టుబడిన విద్రోహులు, తమకు పాకిస్తాన్లో శిక్షణ ఇచ్చి, ఆయుధాలిచ్చి పంపారనీ, విద్రోహ దళాలకు పాక్ సేనాని జనరల్ అఖ్తర్ హుస్సేన్ మాలిక్ ప్రధాన నాయకుడనీ తెలిపారు. అయితే ఇటీవల పట్టుబడిన పత్రాల వల్ల ఆ విషయం పూర్తిగా రూఢి అయింది.

పాక్ సైన్యంలో ఉపయోగించే రసీదు బుకటి దొరికింది. మూడు జెస్గన్స్, మూడు మరణపాకులు, 11 రైఫిళ్ళు, 16 స్టెన్గన్స్, 9 వేల రవుండ్ల మందుగుండు సామగ్రి ఈ దళానికి ముట్టేసట్లు ఆ రసీదు వల్ల తెలుస్తున్నది. రసీదులో మేజర్ నజీర్ అహమద్ఖాన్ దళ నిర్వహణాధికారి అనీ, మేజర్ మొహబ్బత్ఖాన్ ఆయుధాలను దళం తరపున పొందాడనీ కూడా ఆ పత్రం పేర్కొంటున్నది.

—:o:—

పాకిస్తాన్లో భారత దౌత్య సిబ్బందిని తగ్గించే యోచన

కరాచీ, నవంబరు 8 : పాకిస్తాన్లోని భారత హైకమీషన్ సిబ్బందిలో అధిక భాగాన్ని, వారి కుటుంబాలను స్వదేశానికి రప్పించి, నామమాత్రపు సంఖ్యలో రవుత్యకార్యాలయాన్ని నిర్వహించటం జరుగుతున్నట్లు తెలిసింది.

కరాచీలోను, రావల్పిండిలోను కలిసి మన హైకమీషన్ కార్యాలయంలో 150 మంది పని చేస్తున్నారు. వారి కుటుంబాలకు చెందిన స్త్రీలు, పిల్లలు సుమారు 350 మంది దాకా ఉన్నారు.

దాదాపు వారందరినీ కరాచీనుంచి సముద్ర మార్గంపై స్వదేశానికి రప్పించటం త్వరలోనే జరుగుతుందని హైకమీషన్కు చెందినవారొకరు తెలిపారు.

—:o:—

రష్యా విధానాలు: చైనా తీవ్ర విమర్శ

బోలివిక్ విప్లవానికి ద్రోహం చేసినట్లు ఆరోపణ

పెకింగ్, నవంబర్ 8 : సోవియట్ నాయకులు 1917 బోల్షివిక్ విప్లవానికి ద్రోహం చేశారని కమ్యూనిస్టు చైనా నిన్న ఆరోపించింది. రష్యా వాయకుల విధానాలపై రాజీకి తావు లేదనుచుటే పోరాటాన్ని జరపాలని చైనా విజ్ఞప్తి చేసింది.

బోల్షివిక్ విప్లవం 48వ వార్షికోత్సవం పంచర్యంగా పీపుల్స్ డైలీ, తదితర పత్రికలు వ్రాసిన పంచాదకీయాలలో ఈ విజ్ఞప్తి ఉన్నది. పెకింగ్ రేడియో కూడా ఈ విజ్ఞప్తి ప్రసారం చేసింది.

రష్యా అనుసరిస్తున్న విధానాలు, ప్రస్తుత పరిస్థితిలో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రమాదభరితమని ఆ సంపాదకీయంలో పేర్కొన్నారు.

సామ్యవాద, కమ్యూనిస్టు వ్యవస్థలను ప్రవేశపెట్టడం శాంతియుతంగా జరగాలన్న రష్యా సిద్ధాంతాన్ని ఈ సంపాదకీయంలో నిశితంగా విమర్శిస్తూ, సాయుధ దళాలు అధికారాన్ని హస్తగతం చేసుకోవడం ప్రధాన కర్తవ్యమనీ

నాగజాతి సమస్య:

ఫిజో రాకపోతే పరిస్థితి పునఃపరిశీలన: శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8:

నాగ విద్రోహుల నాయకుడు ఫిజో చర్చలకై భారత్‌కు రాకూడదని నిర్ణయించుకొన్న పక్షంలో "పరిస్థితిపై మన పునః పరిశీలన జరుపవలసి ఉంటుందని," ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఫిజో తిరిగివస్తే భద్రత విషయంలో హామీ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ప్రశ్నలకు సమాధానం చెప్పుటంలో దాట వేసుకుని ప్రధాని శ్రీ శాస్త్రి ఇంకా ఇలా అన్నారు: భారత్‌కు రావటానికి ఫిజో సమ్మతించబోనని తెలిపే సమాచారమేదీ ప్రభుత్వానికి అందలేదు.

"ఆయన తిరిగి రాని పక్షంలో పరిస్థితి మనం పునఃపరిశీలించక తప్పదు".

నాగవిద్రోహులపట్ల ప్రభుత్వం శాంతి యుత విధానాన్ని అనుసరించింది. చర్చలలో పాల్గొనేందుకు ఫిజోను భారతదేశానికి రానీయవలసిందన్న నాగవిద్రోహుల కోర్కెను అంగీకరించటం మంచిదని ప్రభుత్వం భావించింది. ఆ విమ్మట ఏదో విధంగా మనమీ సమస్యను శాంతంగా పరిష్కరించవలసి ఉన్నది.

శ్రీ ఇందుజిత్‌గుప్త ప్రభుత్వ పనితనం చెబుతూ, నాగ ప్రాంతంలో కాల్పుల విరమణ గడువును మరో ఆరునెలలు పొడిగించవలసిందిగా అస్సాం ముఖ్య మంత్రి శ్రీ చాలిహోనుంచి ప్రతిపాదనదీ అందలేదని, శ్రీ చాలిహో పత్రికా ప్రకటనను మాత్రమే తాను చూశానని శ్రీ శాస్త్రి వివరించారు.

"కాల్పుల విరమణ గడువును మరల పొడిగించే విషయం సమగ్రంగా పరిశీలించవలసి ఉన్నది.

నాగవిద్రోహులలో శాంతి చర్చల పురోగతిని గురించి శ్రీ యశపాల్‌సింగ్ మరి 40 మంది సభ్యులు ప్రశ్న అడిగారు.

నాగభూమిలో ఫిజో పలుకుబడి అంతరించిందని స్వర్గీయ నెహ్రూ, ఫిజో జోవిదేశీయుడని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారని శ్రీహేమ్‌బారువా ఉదహరించారు.

విస్పష్టమైన రెండు ప్రకటనలకు భిన్నంగా, ఫిజోలో చర్చించాలన్న నాగశాంతి సంఘ సూచనకు అంగీకరించటంద్వారా నాగభూమిలో ఫిజో పలుకుబడి పెరుగుదలకు ప్రభుత్వం ఎందుకు తోడ్పడుతున్నదని శ్రీ బారువా ప్రశ్నించారు. విస్పష్టంగా భారత్‌లో అంతర్భాగమైన ఒక ప్రాంతంలో శాంతి గురించి విదేశీయుడైన వ్యక్తితో చర్చించటం నైతికంగా, న్యాయ సమ్మతత్వా సమంచితమేనా అనికూడా శ్రీ బారువా ప్రశ్నించారు.

ఫిజో విదేశ పౌరుడన్న మాట వాస్తవమేనని అయితే శ్రీ బారువా శదితరులు సభ్యులుగాకల పార్లమెంటరీ ప్రతినిధివర్గం నాగభూమిని సందర్శించి వచ్చిన పిమ్మట, నాగవిద్రోహులలో శాంతియుత పరిష్కారానికి సర్వవిధాలా యత్నించటం అవసరమని ప్రకటించిన విషయం శ్రీ బారువాకు తెలియదని శ్రీ శాస్త్రి అన్నారు.

"ఆ సలహాకు అనుగుణంగా శాంతియుత విధానాన్నే అనుసరిస్తున్నాము. ఫిజో చర్చలకు రావాలేదని నాగవిద్రోహుల తుది అభ్యర్థన అని భావించి ప్రభుత్వం అంగీకరించింది. ఆ విమ్మట మనమేలాగూ ఏదో విధంగా నిర్ణయం గైకొనవలసే ఉన్నది. అదీగాక సంక్షిప్తంగా పరిణమించిన పరిస్థితిలో, ఫిజో చర్చలకై రావాలను కొంటే నిరాకరించరాదని భావించాము" అని ప్రధాని వివరించారు.

ఫిజో ప్రకటన

లండన్, నవంబరు 8: నాగ శాంతి చర్చలలో పాల్గొనే నిమిత్తం భారత్‌కు రావలసిందని కోరుతూ అస్సాం ముఖ్య మంత్రి శ్రీ చాలిహో పంపిన తంతి అందినదని ఫిజో నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

దానికి త్వరలో సమాధానం పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాని, తన సమాధానమేమిటో ఆయన పేర్కొనలేదు.

మణిపూర్ ముఖ్యమంత్రి వివరణ

ఇంఫాల్, నవంబరు 8: నాగభూమి సమస్య శాంతియుత పరిష్కారం కోసం ఫిజోతో చర్చలు జరిపి ప్రయోజనం లేదని తాను భావిస్తున్నట్లు మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కోయురంగ్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కాశ్మీర్‌పై పాక్‌కు పెట్టి హక్కు లేదు

ముస్లిం మహాసభ తీర్మానం

కలకత్తా, నవంబరు 7: భారతదేశంలో భాగమైన జమ్మూకాశ్మీరుపై పాకిస్తాన్‌కు రాజ్యాంగరీత్యాగాని, చట్టరీత్యాగాని ఎటువంటి హక్కు లేదని అఖిల భారత ముస్లిం మహాసభ పునరుద్ఘాటించింది.

భారత భూభాగంపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిం దనటంలో ఎట్టి సందేహం లేదని నేడు ఆమోదించిన ఒక తీర్మానంలో ఆ మహాసభ పేర్కొన్నది.

ఇప్పటికీ పాకిస్తాన్ కాశ్మీర విలీనమును అతిక్రమిస్తూనే వున్నదని భారతదేశంపై విషపుదాడిలో దుష్ప్రచారం కొనసాగిస్తూనే వున్నదని ఆ తీర్మానంలో వారు విమర్శించారు.

మాతృదేశాన్ని రక్షించుకోవటంలో ప్రతి భారతపౌరుడు ఎంతటి త్యాగానికయినా సిద్ధంగా వున్నాడు. మాతృదేశానికి గౌరవ ప్రదమయినదేతో భారత ఉపఖండంలో శాంతి స్థాపించబడాలని శ్రీ కాజీ అలీ మీర్జా (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన సమావేశమయిన ఆ మహాసభలో తీర్మానించారు.

హైదరాబాద్‌లో ఎం. సెల్. వద్ద తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అమరోత్సవ్తి సమావేశం ప్రారంభమవుతున్నట్టి దృశ్యం.

గ్రామ సేవక పదవి రద్దు

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, నవంబర్ 8: గ్రామ సేవకుల పదవిని రద్దు చెయ్యాలని పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసినట్లు తెలియవచ్చింది.

పరిపాలనా సంస్కరణల సంఘం త్వరలో తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తుంది. జిల్లా, ఆ దిగువ స్థాయిలలో పరిపాలనా వ్యవస్థకు సంబంధించి ఈ సంఘం పెక్కు సిఫార్సులు చేసినట్లు తెలిసింది.

ప్రాంతీయ పరిపాలనా వ్యవస్థను ఇప్పటివలెనే ఉంచాలని సంఘం భావిస్తోంది. ప్రాంతీయ అధికారులకు అధికారాలు ఇవ్వాలని, అట్లా ఇవ్వకపోతే ప్రాంతీయ వ్యవస్థనే రద్దు చేయాలనీ సూచించింది.

పరిపాలన సమర్థవంతంగా కొనసాగాలంటే క్రిందస్థాయిలో మరి ఎక్కువ అంచలు ఉండటం హానికరమని భావంతో డివిజనల్ వ్యవస్థను కొనసాగనివ్వరాదని, కొందరు అంటున్నారు.

బ్లాక్ ప్రాంతం తాలూకా విస్తీర్ణంలో సమంగా ఉండేట్లు చూడవలసిందని స్థూలంగా సిఫార్సు చేయటం జరిగింది.

ఈనాటి తహశీల్దార్లకు యోగ్యతల విషయంకూడా చర్చకు వచ్చింది. నాటికి 40 మంది తహశీల్దార్లను డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకోవాలని నిర్ణయించారు. రివిన్యూ ఇన్‌స్పెక్టర్ పదవులను పై వర్గాలలో చేర్చాలని కూడా సిఫార్సు చేయటం జరిగింది.

భారత్‌కు ఎన్ బుంగ సహాయం

నిలిపివేయలేదని జపాన్ కౌన్సిల్ జనరల్ వివరణ

విజయవాడ, నవంబర్ 8: భారతదేశానికి ఎన్ బుంగ సహాయాన్ని నిలిపివేయాలని, తనకు తెలిసినంత వరకు, తమ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని భారతదేశంలోని జపానీస్ కౌన్సిల్—జనరల్ శ్రీ తకాసే నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో హామ్లాడుతూ చెప్పారు.

ఆసియాలోని ఇతర దేశాల కంటే భారత్‌కు ఎక్కువ బుంగ సహాయాన్ని అందజేయడం పట్ల తమ దేశంలో కొంత విమర్శ ఉన్నమాటనిజమేనని, ఆయనఅన్నారు.

అయితే భారత్—పాకిస్తాన్ పోరాటం ఫలితంగా ఈ సహాయాన్ని నిలిపి వేయడానికి జపాన్ నిశ్చయించుకొన్నట్లు వచ్చిన వార్తలను తాను పత్రికలలో చూశానని, తనకు తెలిసినంతవరకు తమ ప్రభుత్వం ఇంతవరకు అలాంటి నిర్ణయాన్ని తీసుకోలేదని ఆయన వివరించారు.

శ్రీ తకాసే బాపట్ల మండి నేడు ఇక్కడకు వచ్చారు. జాపనీస్ రాయబార కార్యాలయం ప్రథమ కార్యదర్శి శ్రీ వై. నికే కూడా ఆయన వెంట ఉన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ కుప్పూరావు అతిథి గృహం వద్ద స్వాగత మిచ్చారు.

శ్రీ తకాసే తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, జాపనీస్ ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాంతంలో ఎరువుల కర్మాగారాన్ని స్థాపించడానికి, ముందు రాష్ట్ర ప్రభుత్వం హామీ తీసుకొనాలన్నారు.

శ్రీ తకాసే బ్రుందం నేడిక్కడ సుంచి విమానంలో హైదరాబాద్ బయల్దేరి వెళ్ళింది.

రొడీషియా సమస్యపై మాల్టాలో తిరిగిచర్చలు

స్మిత్‌కు విల్సన్ ఆహ్వానం

లండన్, నవంబర్ 8:

రొడీషియా సార్వభౌమత్వ సమస్యపై తరువాత, రొడీషియా ప్రధాని శ్రీ ఇయాన్ స్మిత్‌కు మధ్య మాల్టాలో మరొక సమావేశం జరగాలని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ గత రాత్రి ప్రతిపాదించారు

శ్రీ స్మిత్ కొత్తగా ప్రకటించిన లేఖకు ఇచ్చిన ప్రత్యుత్తరంలో శ్రీ విల్సన్ ఈ ప్రతిపాదనను చేశారు.

మాల్టా సమావేశానికి ముందుగా రొడీషియా ప్రధాన న్యాయమూర్తి సర్ హ్యూబెట్టీ, లండన్‌కు వెంటనే వచ్చి రాయల్ కమిషన్ ఏర్పాటును గురించి తనతో సంప్రతించాలని కూడా శ్రీ విల్సన్ సూచించారు. ప్రస్తుత రాజ్యాంగం ప్రతిపదికగా రొడీషియాకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించేందుకు నిశ్చయమైతే ప్రజాభిప్రాయాన్ని తేలగించడానికి రాయల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఇదివరలో ప్రతిపాదించడం జరిగింది. ముగ్గురు సభ్యులు ఉండే ఆ కమిషన్‌కు సర్ హ్యూ బెట్టీ అధ్యక్షులుగా ఉండాలనికూడా నిర్ణయించారు.

రొడీషియాలో గత వారమురో అత్యవసర పరిస్థితిని ప్రకటించినందువల్ల కమిషన్ ఎలా పనిచేయగలదన్న విషయాన్ని గురించి సర్ హ్యూబెట్టీ తనకు మొదట సర్దులు బరగాలని శ్రీ విల్సన్ తన లేఖలో పేర్కొన్నారు.

ఆ తర్వాత రాయల్ కమిషన్‌పై మరొక ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నంలో శ్రీ అయాన్ స్మిత్, తాను కలసి సమావేశం కావాలని శ్రీ విల్సన్ తెలిపారు.

ఇప్పే వారమలో శ్రీ స్మిత్‌ను మాల్టాలో కలుసుకొన వీలుపడగలదని శ్రీ విల్సన్ ఆశిస్తున్నారని బ్రిటిష్ ప్రభుత్వ వర్గాల వారు చెప్పారు. శ్రీ స్మిత్ సాలిస్బరీ నుంచి మాల్టా వెళ్లడానికి బ్రిటిష్ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు చేయగలదనికూడా వారు అన్నారు.

పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ, ఆశారహితంగా మాత్రంలేదని శ్రీ విల్సన్ భావిస్తున్నట్లు వారు తెలిపారు.

రొడీషియా సమస్యపై సంప్రతింపులకు యింకేమాత్రం అవకాశాలు లేవనికూడా శ్రీ విల్సన్ అభిప్రాయపడడం లేదని వారు చెప్పారు.

రొడీషియా ప్రజల అభిప్రాయాన్ని ఎలా సేకరించడలచుకొన్నదీ తెలియచేయగా కమిషన్ ఏకగ్రీవంగా ఒక తాత్కాలిక నివేదికను సమర్పించే సమస్యను గురించి చర్చించడానికికూడా తాను సిద్ధంగా ఉన్నానని శ్రీ విల్సన్ శ్రీ స్మిత్‌కు తెలిపారు.

చర్చకు స్మిత్ వైముఖ్యం

సాలిస్బరీ, నవంబర్ 8: రొడీషియా స్వాతంత్ర్యం విషయాన్ని గురించి మాల్టాలో బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో తాను చర్చలకు దానికి ఎలాంటి అవకాశం లేదని రొడీషియా ప్రధాని శ్రీ స్మిత్ నేడిక్కడ చెప్పారు.

తుంగభద్రలో రష్యానుండి జలాంతర్గాములరాక

సోమన్ ప్రకటన

విశాఖపట్నం, నవంబరు 8: విశాఖపట్నంలో ఒక నౌకాదళ డాక్‌యార్డ్ నిర్మాణానికి పలువిధాలుగా రష్యన్ నిపుణులబృందం ఒకటి త్వరలో రానున్నదని, త్వరలోనే రష్యనుండి కొన్ని జలాంతర్గాములు భారతదేశానికి రాగలవని నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ సోమన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో సమావేశమై అన్నారు.

భారతదేశంతో జలాంతర్గాముల స్థానిక ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో తెలియజేయటానికి ఆయన నిరాకరించారు. భారత నావికాదళ విస్తరణను గురించి ఆయన ప్రస్తావించి మొదట కొన్ని పాతకాలపు స్థానే కొత్తవాటిని సంపాదించవలసి వస్తుందని అన్నారు.

విశాఖపట్నంలోని నౌకాస్థావరంలో జరిగిన పనిచేస్తూంటే ఈశాన్యం నౌకాదళప్రధానాధికారి వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోహోనీ తాత్కాలిక కమాండర్ క్రైటన్ మాల్టాడి రియర్ అడ్మిరల్ పెంటీ ఆఫీసర్ రామనాథ్‌కు నావికాదళ పతకాన్ని బహూకరించారు.

లిటిల్ అండమాన్ అనే చిన్న నౌకాదళం బొంబాయి రేవుకుండి అండమాన్ దీవుల లోని ఫ్లెయర్‌రేవు వాతావరణం అతి క్లిష్టమైనదిగా ఉన్నప్పటికీ అందులో పనిచేయవలసి వచ్చింది. కమాండర్ రియర్లీ తనకు ఈనే లూ క్లిష్టతర కార్యానికి ముందుకు వచ్చారు. 1964 ఏప్రిల్ 14 వ తేదీ ఆయన ఆ నౌకను తీసుకొని బయలుదేరారు. నౌకాయంత్రాలు చెడిపోయినా, వాతావరణం బాగా లేకపోయినా ఆయన, ఆయన సిబ్బంది ధైర్యసాహసాలతో ప్రయాణం సాగించారు. వాతావరణం ఏమాత్రం బాగాలేని ఒక సమయంలో ఆ నౌక సిబ్బందిని మరొక పెద్ద పోడలోకి దిగిపోవలసి, లూ పోడను నడిసముద్రంలో వదలివేయాలనికూడ అనుకొన్నారు. అయితే కమాండర్ రియర్లీ యింకను సమ్మతించలేదు. అతిప్రయాసతో ఆయన తమ నౌకను సురక్షితంగా అండమాన్‌దీవులకుచేర్చి, మే 25 వ తేదీ ప్రభుత్వానికి అందచేశారు. ఈ సాహస కృత్యానికి కమాండర్ రియర్లీకి రాష్ట్రపతి పతకం అభించింది.

అండమాన్, నికోబార్ దీవులలో నివుతున్న మునిగిపోతూన్నట్ల కొందరు నావికులను అతిసాహసంతో ఒక చిన్న నావలో చెన్నపట్టణానికి పంపుటకు పెటీ ఆఫీసర్ రామనాథ్‌కు నావికాదళ పతకం బహూకరించబడింది.

రొడీషియా స్వాతంత్ర్యం

ఏకపక్ష ప్రకటన త్వరలో వెలువడే సూచన

సాలిస్బరీ, నవంబరు 7: బ్రిటిష్ ప్రధానికి రొడీషియా ప్రధానమంత్రి విన్న పలిసిన తాజాతీవ్ర దృష్టిలో కొద్దిరోజులలో స్వాతంత్ర్యాన్ని రొడీషియా ప్రభుత్వం ఏకపక్షంగా ప్రకటించగలదని భావ్యడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రదింపు అను ఇక అవకాశం లేదనే తాము భావిస్తున్నట్లు రొడీషియా ప్రధాని శ్రీ స్మిత్ బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు విన్న వెలిపారు.

—:o:—

త్రిపుర సరిహద్దులో పాక్ అతిక్రమణలు

కలకత్తా, నవంబరు 7: గత సెప్టెంబర్ 23 వ తేదీన యుద్ధవిరమణ అమలులోకివచ్చినది లగాయతు, త్రిపుర—తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో పాకిస్తాన్ ఇంతవరకు 8 సార్లు సరిహద్దులను అతిక్రమించినట్లు త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

పాకిస్తాన్ భారత గగనతలాన్ని కూడా ఒక పర్యాయం అతిక్రమించిందని ఆయన చెప్పారు.

మన విమాన బలానికి కలిగిన నష్టం భర్తీ

ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ వెల్లడి

కలకత్తా, నవంబరు 8:

భారత పాకిస్తాన్‌లతో జరిగిన పోరాటంలో భారత విమాన బలానికి కలిగిన నష్టాన్ని "అప్పటికే భర్తీ చేసుకోవడం జరిగింది"ని విశాఖపట్నపు నేవాని ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ నేడు ఇక్కడి వెల్లడించారు.

"ఈ పోరాటంలో మనం నష్టపోయిన ప్రతిదీ మన బలానికి మరలా కూర్చుకోగలం. కొన్ని విమానాల నష్టపోయాం. కొన్ని మన విమానాలలో చాలా బాగా పనిచేయవు" అని కూడా మార్షల్ అర్జున్‌సింగ్ ఇక్కడి పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పోరాటంలో విమానాలు వర్షించిన పాత్రను పరిస్థితులు తెలుపుతూ, "మన విమానాల సిబ్బంది పనితీరు తరు పూర్తిగా సంతృప్తి నిచ్చింది అయన వివరించారు.

సరాయక పరిస్థితులు కాకుండా పాకిస్తాన్ విమానాలం మన విమానాలంటే ఆధిక్యత ఏమీలేదా చూపగలిగిందా? అని ప్రశ్నించగా "వారి ఆధిక్యత ఏమీలేదు. పై చెప్పు తనమనస్థితి రాష్ట్రవారు ఈ పోరాటంలో కోల్పోయారు" అని ఆయన ప్రత్యుత్తరమిచ్చారు.

మనకు పరిగించిన పాకిస్తాన్ విమానాన్ని ప్రగల్భాలు తమకు లభ్యంగా పరిగిస్తున్నారని ఎయిర్‌మార్షల్ తెల్పారు. భారత భూభాగంపీద పాకిస్తాన్ రాత్రివేళ దాడి జరిపారని, ఆ సమయంలో మామూలుగా పీడీ స్వర్గంగా పనిచేసిన టనీ, అందువల్ల ఇప్పటికీ వారు చెబుతున్న మాటలను నమ్మలేనంగా నమ్మే వీలు ఉంది

ఏ జెంట్లు కావలెను

ఏజన్సీ పద్ధతిపై వ అలంకరణ మరియు సిల్కు గుడ్డలకు ఏజెంట్లు కావలెను. సంప్రదించగలరు.

Joshi Knitting Works, Ludhiana.

పేరు మార్పు

అనంతపురంలోని (డాక్టర్)గా పని చేయుచూ బందారు గంగ్రాయుడప్పు మహాయుడైన 31 యేండ్ల వయస్సుగల బందారు పెద్ద హనుమంతు అను నేను నా పేరును "బందారు హనుమంతరావు" అను పేరుగల దలియుచున్నానని ప్రకటించబడ్డాను.

పేరు మార్పు

చిత్తూరు, డిస్ట్రిక్ట్ ట్రెజరీలో ఎల్. డి. అకౌంటెంటుగా పనిచేయుచూ చిత్తూరు, (టపుపోలీస్ స్టేషన్&తా) గ్రామ్ పేట, మహాజనవీధి, నెం 4—6—23నందు నివసించుచూ, శ్రీ బి. ఆంజయ్య కుమారుడైన నేను నా పేరును 'శ్రీ బిల్లు జయరాముడు' అను 27 సంవత్సరాలు గలవేను నా పేరును 'శ్రీ బిల్లు జయరామరావు'అనిమార్చుకొన్నానని ప్రకటించబడ్డాను నేను.

జ్యోతిష్యం—శాస్త్రీ ప్రశ్న

మీ పరీక్షలకు మీ జాతకం మీ పేరు ప్రశ్నలు 50 పైసలు పోస్టల్ స్టాంపులు పంపి, మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ, సమయం, ఊరు, జిల్లా, రాష్ట్రం, తండ్రి పేరు, ఆంతరేయి పేరు, ఉపయోగించి పంపుతాము. ఈ పోటీ నిపుణులు ఎస్. ఎ. పరీక్ష, అస్ట్రాలజర్, కుప్పం, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, గుంటూరు.

పెట్రోలు—అప్. మార్కెటింగ్ సొసైటీ, నారాయణపురం

టెండరు ప్రకటన

చిత్రాలు రో—ఎయిర్‌టిప్ మార్కెటింగు సంఘము, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లి గూడెం తాలూకా, చిన్న నిండ్రకొలను గ్రామములో కిరోసిన్ పంపు పెట్టుటకు మిల్లుకు మెషినరీ సరఫరాయే, బిగించు చేయవలసివున్నది. పనులు మెషినరీ లోపలు 400 బస్తాలు (40 టన్నులు)అయినకు పెట్రోల్‌వారి (Individual) మోటార్లు, పాల్కరులు పెట్రోల్ తో కూడినవై వుండవలెను. మెషినరీ సరఫరా బిగించు ఒక సంవత్సరం చేతగాని, వ్యక్తి చేతగాని, పూర్తిచేయబడవలెను. మెషినరీ విధానములు వాటి తెలుగుగా తయారుతో పనిచేయుచు చేయబడవలెను. పూర్తి మెషినరీ సరఫరాయే, బిగించి యిచ్చుటకు, తీసికొనుటకును, సరఫరా చేసిన మెషినరీ కనీసము ఒక సంవత్సరము పనిచేయుటకు గ్యారంటీ కొటేషనులతో యివ్వవలెను. కొటేషనులు దూస్టీకేటులో, 15—11—65 వ తేదీ రోజున దిగువ ఎడ్రసు వారికి పంపవలెను.

(సం) Ch. P. మూర్తిరాజు, ప్రెసిడెంటు, (M. L. A.)

సమగ్ర సమన్వయత

సత్వర షేవింగు

ఎంతో పరిశుభ్రము...ఎంతో పొదుపు!



పామాలివ్ షేవ్ స్టిక్—పామాలివ్ షేవ్ స్టిక్ ఎంతో తక్కువ కలలో లభించును. దానితో గడ్డము తీయకు కాకుండా ఉంచే సమయ పద్ధతిగా పద్ధతిగా, ఒక స్టిక్‌తో మీకు వ్యక్తిగా ఇవ్వడం తప్పనిసరిగా దాని వారములు గడ్డము చేసుకోగలరు!

పామాలివ్ షేవింగ్ బ్రష్—పామాలివ్ షేవింగ్ బ్రష్—స్టాండర్డ్ ఒక రీలర్స్ కమ్యుల్ ...సుదీర్ఘమగు జీవనాన్ని పట్టిస్తే బ్రష్!

అహారమైన మంచి సువాసన... వ్యయము స్వల్పము...

పాక్ దుండగులపై చట్టరీత్యా త్వరలో చర్య

లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8:

జమ్మూ కాశ్మీర్‌లో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీ దుండగులపై చట్టరీత్యా చర్యలు త్వరలో ప్రారంభం కాగలవని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రభుత్వం తలపెట్టిన చర్య ఏమిటో పేర్కొనటానికి ఆయన నిరాకరించారు.

కాశ్మీర్‌లో ప్రవేశించిన పాక్ అతిక్రమణ దుండగులను గురించి వచ్చిన ప్రశ్నావరం పరకు సమాధానమిస్తూ శ్రీ చవాన్‌పై విధంగా అన్నారు.

భారత్‌పై దాడి జరిపిన నేరంపై పాక్ దుండగులపై కేసులు ఎంబసీ దళాలు చేయలేదని శ్రీ పి. ఆర్. పటేల్ ప్రభృతులు ప్రశ్నించారు.

యూరి, పూంచ్ మండలాన్ని భారత సేనలు ఆక్రమించటంతో పాక్ దుండగులు దాడి జరిపే అవకాశం తగ్గిందనీ ఉద్రిక్తత సడలింపుకు తోడ్పడిందనీ, పాకిస్తాన్ ఆ ప్రాంతంలో దుండగులకు శిక్షణ ఇచ్చిందనీ, వారికొరకు అహరంగా ఆయుధాలు నిల్వ చేసిందనీ శ్రీ చవాన్ వివరించారు.

రాజస్థాన్ పంటభూమికై పాకిస్తానీల దురాశ

శత్రుదాడులను మన బలాలు తిప్పికొట్టిన ఉదంతాలు

గంగానగర్, నవంబరు 8: రాజస్థాన్‌లో అత్యంత సారవంతమైన గంగానగర్ ప్రాంతాన్ని చేజిక్కించుకోవాలని పాకిస్తానీలు పెక్కుసార్లు యత్నించగా త్రిప్పి కొట్టామని భారత సైన్యాధికారి నేడిక్కడ తెలిపారు.

ఈ రంగంలో 100 మైళ్ళ పొడవున ఉన్న సరిహద్దులపై భారీగా ఉన్న మన వారికి అన్ని ఆక్రమించుకోవాలని పాకిస్తాన్ సరిహద్దు రక్షణ దళాల వారు పెక్కుసార్లు దొంగవాటు దాడులు జరిపారు. కాని వారి ఆటలు సాగలేదు. యుద్ధవిరమణకు సుంచీ తర్వాత కూడా వారి యత్నాలు నేశారు, అయితే వారి దాడులన్నిటిని మన బలాలు త్రిప్పికొట్టినవి.

సెప్టెంబర్ 15, అక్టోబర్ 27 తేదీల మధ్యకాలంలో గంగానగర్ రంగంలో జరిగిన సంఘర్షణలలో 20 మంది పాక్ రేంజర్లు హతులైనారు. మన పక్షాన ఒకరు మరణించారు. నలుగురు గాయపడ్డారు.

రాజస్థాన్ సాయుధ పోలీసు దళం ఈ రంగంలో మన సరిహద్దులను రక్షించటంలో సమర్థవంతమైన ధైర్యంతో వ్యవహరించిందని ఆయన అన్నారు.

గంగానగర్ రంగం భాఖా నుంచి లాఖా మేరా వరకు వ్యాప్తమై ఉన్నది. ఈ ప్రాంతంలో పెక్కు కాల్వలు ఉన్నాయి. ఈ ప్రాంతపు భూమి అత్యంత సారవంతమైనది. కొన్ని చోట్ల ఎకరానికి 45 పణుగుల ధాన్యం పండుతుంది.

ఖమ్మంజిల్లా భూములకు శిస్తు రిమిషన్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 8:

పంటలు దెబ్బతిన్న మాగాణి, నుబ్బ భూములకు శిస్తు రిమిషన్ ఇవ్వవలసిందనీ, కౌలుదారులపట్ల నుంచి ఋణాల వసూలు నిలిపివేయవలసిందనీ ఖమ్మం జిల్లా కలెక్టరు అదేశాలు జారీ అయ్యాయి.

ఖమ్మం జిల్లాలో పర్యటించి ఈ ఉదయం రాజధాని నగరానికి తిరిగివచ్చిన రెవెన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు ఇక్కడ ఈ సంగతి తెలియచేశారు.

ఖమ్మంజిల్లాలో తీవ్రమైన అల్పవర్షపు గీతులు నెలకొన్నవని అంగీకరిస్తూ, అన్నం జరుగడమేగాక పశుల నీటిపట్టం రు. అన్న జిల్లా కలెక్టరు అదీనంలో ఉంచటం జరిగిందని, జిల్లాలో ప్రజలకు పనులు చూపేందుకు మంజూరైన పథకాలు శీఘ్రంగా అమలు అయ్యేట్లు చూడవలసిందనీ కలెక్టరుకు ఆదేశించబడినదనీ మంత్రి వివరించారు. కొన్ని చోట్ల నీటి పంపిణీలో కలుగుతున్నదనీ, నూతులను పూడిక తీయించవలసిందిగా అధికారులకు ఆదేశించటం జరిగిందనీ ఆయన చెప్పారు.

రాష్ట్రముఖ్యుడు శ్రీ డి. వెంగళరావు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప రెడ్డి రెవిన్యూమంత్రులతోపాటు ఖమ్మం జిల్లాలో పర్యటించారు.

పైకోర్టు స్థాపన పాక్ రాజ్యాంగానికి సైతం విరుద్ధం

న్యూఢిల్లీ, నవంబరు 8: పాకిస్తాన్ రాజ్యాంగం ప్రకారమే అయినా హైకోర్టులను నిర్మాణం చేయటమనేది "పూర్తిగా న్యాయవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం ధర్మవిరుద్ధం" అని రచయిత, పౌర పరిశీలకుల సంస్థ మంత్రి శ్రీ రాజమన్నార్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ నెల 11వ తేదీన ఢాకా సభలో తాను చేసిన ప్రకటనను ప్రజలకు సమాధానం చెబుతూ, నిర్బంధించిన పౌరులలోని భారత సంతతి విషయంలో పాక్ ప్రభుత్వం కైకొన్న ఏ చర్యనూ భారత్ గుర్తించజాలదని అయన అన్నారు.

"అట్టి పరుగులను గురించి వ్యక్తిగా భారతదేశం పూర్తిగా పాకిస్తాన్ వారే బాధ్యులు కాగలరు. ఆ సమస్యలను ఇరువురు చర్చించి పరిష్కరించుకోవాలి. వారిని బాధ్యత ఉంచుకోవటం అంటే రెండు దేశాలు సమస్యను పరిష్కరించుకోవటానికి ఇష్టపడటమే అవుతుంది".

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

నెం 23/టి. ఎస్ ఐ 1965-66 పబ్లిక్ వర్క్స్ కార్యాలయము

తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, నారాయణగూడ, హైదరాబాద్, 27(ఎ. పి.)

నీలుకలిగిన టెండర్లు, రిజిస్టరు చేయబడిన కంట్రాక్టర్ల నుండి, సరఫరాలు ప్రతిష్ఠగలిగిన సంస్థల (Firms of Repute) నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, టి. ఐ. పి. సర్కిల్‌చే 3—00 గం. లోపు ఈ క్రింద నిర్వచించిన తేదీన వేలంలోపలకు అప్పగించబడినవి. టెండర్లు అదే రోజు సా. 3—30 గంటలకు తెరువబడును. కంట్రాక్టర్లచే నియమింపబడిన ప్రతినిధులు కూడ వచ్చు.

క్రమ సంఖ్య	పనిపేరు	కంట్రాక్టు ధరావతు రూపము	ధరావతు లోకము	టెండరు స్వీకరించు తేది	పనిపూర్తి చేయు కాలము	టెండరు నిర్మాణము నిలువ	టెండర్లు అందుబాటు తేదీలు	టెండరు పత్రములు దరఖాస్తు స్వీకరించేతేది—విలువతో
1.	మాల్కాపూర్ గ్రామం నిజామాబాదు తా. మరియు జిల్లాలో మొలాలపరివల్వపనులమ్మకం	L.S. 3650	రు. 17—11—65	టెండరులమ్మ ఒక బోయిలేదులో సంజు తెలుపబడును	12—11—65 నుండి 15—11—65	13—11—65		
2.	సిరికొండ గ్రా. ఆలిమూర్

ఇవి తెలుసుకోవలెరా?

విద్యాదర్శిని:-మీ పిల్లల బాగుకి పనికొచ్చే కొన్నివందలఉపయోగవిద్యావివరాలు రూ.5-00
చేతిపనులు:-ధనసంపాదనకు పనికొచ్చే అనేక వందలమంచిసరుకులచేసే సులభమార్గాలు రూ.3-50
మంత్రశక్తి:-మీకోర్కెలు సిద్ధింపజేసే అనేకమంత్రాలు
హాటి గొప్పరహస్యాలు,సాధనమార్గాలు. రూ.3-50
జీవితరహస్యాలు: మీదాంపత్యసుఖానికివెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ.3-50
యువతి:-స్త్రీలనుగురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు. రూ. 3-50.
సంతానము.-అవసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభమార్గాలు. రూ. 3-50
పోస్టుఖర్చులుచిత్రం,దేశసేవప్రచురణలు,ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి.పి.పోస్టుద్వారా పంపబడును.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్.శంకరనారాయణస్,D.A.BL

ప్రసిద్ధ సర్జనైన వైద్యులు చర్మవ్యాధుల నిపుణులు రాష్ట్రంలో పేరుపొందినవారు. తామర,తెల్లమచ్చలు,చిడుము,సవాయి గజైరా వ్యాధులుగలవారు వీరిని సంప్రదించి బొమ్మలు పుచ్చుకోవండి.

కడప: 9-11-65 మైసూర్ మోటర్ కేఫ్, మెయిన్ రోడ్;
తిరుపతి: 10-11-65 న్యూ భీమా లాడ్జి, రైల్వేస్టేషన్ సమీపం;
కాళహస్తి: 11-11-65 భీమా లాడ్జి;
నెల్లూరు 12-11-65 న్యూకోమలాలాడ్జి
ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు & నెల్లూరు ప్రజలపిలుపు మనసరించి

పర్యటన కార్యక్రమము

మీ జబ్బులకన్నింటికి

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్యవాచస్పతిని సంప్రదించండి

విశాఖపట్నం : 6 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ ఊటీ, దాబాగార్డెన్స్, పోన్ : 2331
రాజమండ్రి : 7 నవంబరు (ఉ 7.30 నుండి సా. 5.00) శాంతినివాస్, పోన్ : 267.
మచిలీపట్నం : 8 నవంబరు (ఉ. 7.30 నుండి మ. 2.00)ఇంద్రభవన్ హోటల్, పోన్ : 16.
విజయవాడ : 8 నవంబరు (సా. 4.00 నుండి రా.7.00), & 9 నవంబరు (ఉ.7.30 నుండి మ. 1.00 మరియు సా. 4.00 నుండి రా.7.00) వెర్కం హోటల్,సుమతి బిల్డింగ్, గాంధినగర్, పోన్ : 286.
గుంటూరు : 10 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడు, పోన్ : 181.
నెల్లూరు : 11 నవంబరు (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా, ట్రంక్‌రోడ్డు, పోన్ : 100.

క్షణంకూడ ఆలస్యముచేయుటకు వీలు వినూనంలో ప్రయాణం చేయుచుటకు.

పై కార్యక్రమము గుర్తుంచుకొని వారి గొప్ప వైద్య సలహాను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్ల నొప్పులు * సరములలవుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణాశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విషరక్తములు * శ్వేతకుష్ఠు * సంబంధ్యాధులు ఇతర రకములైన లనేక వివాగములకు :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
(EAST PUNJAB)

KP-NP-44

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 8 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	70—80
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	62—64
4. పసుపు	105—125
5. కందులు	94—96
6. ఎర్రకందులు (చిప్పవి	84—86
7. పెసలు	86—95.45
8. మినుములు	82—85.85
9. అలసలు	
10. శనగలు	160—163
11. ఉలవలు	58—60
12. బెల్లము	32—53
13. మిర్చి	280—330
14. చింతపండు	140—235
15. ఉల్లిగడ్డ	24—36
16. గోధుమలు	118—135
17. ఎర్ర గోధుమలు	110—112
18. మక్క గోధుమలు	120—121
19. కుసుమలు	100—104.50
20. నువ్వులు	170—205
21. ఇలాతి పలుకు చిన్నది.	126—147
22. ఇలాతిపలుకు పెద్దది	150—185
23. ఆముదాలు	105—110
24. ప్రత్తి గింజలు	75—80
25. మంచిమానె	
26. పెద్ద కందిపప్పు	129.00
27. చిన్న కంది పప్పు	116.00
28. మినపప్పు	108.00
29. పెసరపప్పు	124.00
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	110—125
32. అలసపప్పు	
33. ధనియాలు	280—315
34. ఇలాతికాయ	110—115

వెండి మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 8: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, పోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 300—00
2. వెండి 10 గ్రాములు రు. 3—06

ప్రాథమిక విద్యా పరిశోధనా సంస్థ

హైదరాబాదులో ఏర్పాటుకు నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 7 : ప్రాథమిక విద్యా పరిశోధన సంస్థ వొకటిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని అఖిలభారత ప్రాథమికోపాధ్యాయుల సంఘం సమస్యా నిర్ణయించుకున్నది.

ఈ సంస్థ ప్రాథమిక విద్యను మెరుగు పరచేందుకు తోడ్పడుతుం .

—:o:—

పారిస్‌లో శ్రీ పాటిల్

పారిస్, నవంబర్ 7 : కైత్యే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ లండన్ నుంచి నేడు చుట్టికి ప్రయివేటు పనిమీద వచ్చారు. మంగళవారం ఇక్కడ నుంచి బయలుదేరి జనీవా మీదుగా ఢిల్లీ వెడతారు.

ముస్లిం ధర్మ సంస్థలకు మళ్లీ విరాళాలు ఇచ్చే సమస్య

రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు హోమ్‌మంత్రి అహమ్మద్ అలీఖాన్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7—జాగీర్, స్క్రీకా ప్రాంతాలలో మత సంబంధమైన ధర్మ సంస్థలకు గతంలో ఇస్తూ వచ్చిన లాఖ్కంరూపాయల గ్రాంట్లను, మామూళ్లను పునరుద్ధరించే సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ముస్లిం ధర్మ సంస్థల మంత్రి శ్రీ అహమ్మద్ అలీఖాన్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

జాగీర్లు రద్దు కాక పూర్వం ఈ సంస్థలకు జాగీర్దారులు, సర్ఫిదారు అధికారులు లాఖ్కం రూపంలో గ్రాంట్లు, మామూళ్లు ఇచ్చి తోడ్పడేవారనీ, జాగీర్లు రద్దు అయిన అనంతరం ఈ సంస్థల ఆస్తిపాస్తులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వచ్చిందనీ మంత్రి వివరించారు.

ఈ గ్రాంట్లను వెనుకనుంచి పునరుద్ధరించే సమస్య ఇటీవల ఢిల్లీలో జరిగిన కేంద్ర వాక్ఫ్ మండలి సమావేశంలో ప్రస్తావించబడిందని శ్రీ అహమ్మద్ అలీఖాన్ తెల్పారు. కొంతకాలం క్రితం శ్రీ అహమ్మద్ అలీఖాన్ ఆర్థిక, రెవిన్యూ, హోమ్ శాఖల కార్యదర్శులను సమావేశ పరచి, ఈ విషయం చర్చించారు. జాగీర్లు రద్దు కాక పూర్వం విరాళాలు పొందుతూ వచ్చిన మత సంబంధమైన ధర్మ సంస్థలకు తిరిగి ఆ పద్ధతి కల్పించడానికి ఈ సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకరించటం జరిగింది.

ఈ సందర్భంలో ఆచరణ యోగ్యమైన చర్య తీసుకునేందుకు ఈ విరాళాలను, మామూళ్లను ప్రభుత్వం పరిశీలిస్తోందనికూడా మంత్రి తెలియజేశారు.

కేంద్ర వాక్ఫ్ మండలి ద్వివార్షిక సమావేశం నాలుగు రోజుల సంఘటనను నియమించిందనీ, వీటిలో మొదటి ఉపసంఘం "సంప్రదాయ", "సర్కార్"ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించగలదని తెల్పారు. రాష్ట్ర వాక్ఫ్ బోర్డులు సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను ఏర్పాటు చేయుటకు అవకాశాలను గూర్చి రెండవ ఉపసంఘం దర్యాప్తు జరుపుతుందని, మెహదీనవాజ్ జంగ్ అధ్యక్షతను నియమించబడిన మూడవ ఉపసంఘం అఖిలభారత ప్రాతిపదికపై వాక్ఫ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే సమస్యను పరిశీలిస్తుందని అయన వివరించారు.

రాష్ట్ర వాక్ఫ్ బోర్డు కార్యకలాపాలలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వచ్చిన ఆరోపణల దర్యాప్తుకై గవర్నరు ప్రత్యేకాధికారిగా నియమించబడిన డిప్యూటీ కార్యదర్శి శ్రీ హసన్ అలీఖాన్ ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించారనీ, ప్రభుత్వం ఆ నివేదికను శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ కూడా మంత్రి తెలియజేశారు.

ఇప్పటి రాష్ట్ర వాక్ఫ్ బోర్డును రద్దు చేసి, ప్రభుత్వం దాని నిర్వహణకు పూనుకోవాలన్నట్టు ఈ నివేదిక చేసిన సిఫార్సులలో ఒకటని తెలియవచ్చింది.

హైదరాబాద్, నవంబరు 6 : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎన్నికలు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారి కాలం వచ్చే ఉండే 1968 జనవరి 1వ తేదీ బాండ్లు 1,000 రూపాయలని కొన్నారు.

జరిమానా తానే చెల్లించిన మెజిస్ట్రేటు

నెల్లూరు, నవంబరు 8 : ముద్దాయికి తాను విధించిన జరిమానాను నెల్లూరు జిల్లా మేజిస్ట్రేటు నిన్న తానే చెల్లించారు.

మునిసిపాలిటీ అధ్యక్షుడు చెల్లించవలసినదుకు ఒక ముదుసలి లంఛ స్ట్రీట్ కోర్టులో కేసు పెట్టారు. ఈ ముదుసలి పేరు చాంద్‌బీ తాను పూర్తిగా చిలికిపోయ్యానని, ఇనుపు విధించిన ఒక రూపాయి జరిమానా కూడ చెల్లించలేని స్థితిలో ఉన్నానని ఆమె కోర్టులో విన్నవించుకున్నది.

తన ఇంటిలో ఉన్నవారు చిత్తం వచ్చినట్టు ఒడ్డె చెల్లించేవారనీ, గత కొన్ని నెలలుగా అది ఖాళీగానే పడి ఉన్నదని తనకు బంధువులు ఎవరూ లేరనీ కోర్టులో ఆమె చెప్పిన అశ్రుపూరిత గాథను విని మేజిస్ట్రేటు కరగిపోయి ఆ రూపాయి జరిమానా తానే చెల్లించారు.

పంట పరిస్థితి పట్ల ఆందోళన తగదు

ప్రజలకు రిఫెన్యూ మంత్రి హితవు

ఖమ్మంలమట్టు, నవంబరు 7 : రాష్ట్రమంతటా ప్రస్తుత పంట పరిస్థితిని, చూచి ఆందోళన నిస్సహాయ చెందవద్దని రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఏడు ప్రకృతి వికృతులూ మామూలంగా పెక్కు జిల్లాలు క్షామపరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నదనీ, ప్రజలకు తిండి గింజలు, పశువులకు గ్రాసం లభించక విషమమైన కొరతకు గురికావలసి ఉంటుందని, మంత్రి హెచ్చరిక చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి మొన్న రేవ తేదీన కల్లూరులో మాట్లాడుతూ ఈ ప్రస్తావన తెచ్చారు. ఖమ్మం జిల్లాలో తక్షణం తీసుకొనవలసిన సహాయ కార్యకలాపాల నిమిత్తం ప్రభుత్వం రు. 1 లక్ష టేలాయించిందని, తెల్పారు.

మంత్రి జిల్లాలోని క్షామ పీడిత ప్రాంతాలలో పర్యటించి, ఎండిపోయిన పంటలను, నీరుకలిగి పెరుగుతున్న పంటలను తిలకించారు. పలువురు రైతు ప్రతినిధులు మంత్రితో విజ్ఞప్తి పత్రాలు సమర్పించుకున్నారు.

పరంగల్లు జిల్లాలో అన్నా పుష్టి

60 వేల ఎకరాలలో పంటలకు దెబ్బ

వరంగల్, నవంబరు 6—గత రెండు మాసాల్లోనూ వర్షాలులేక పోవటంచేత వరంగల్లులో పరిస్థితి చాలా దారుణంగా ఉందని అందుచేత పంట బాగా తగ్గిపోయి అవసరాలకు సరిపోయే అంతవరకే పండుతుందనీ, మిగులు జిల్లాగా మాత్రం ఉండబోదనీ ఒక అధికార ప్రతినిధి నిన్న విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. ప్రస్తుతం, జిల్లాలో కొరత మాత్రం లేకపోవలేదని వీరు చెప్పారు.

జిల్లాలోని చిన్న చెరువులు నీళ్లులేక ఎండిపోయినవి. పరకాల ప్రాంతంలో తప్ప, మిగిలిన ప్రాంతంలో వర్షాలు పడలేదు. చేన్నీ ఎండిపోయినై ఈ అనావృష్టివల్ల, సుమారు, 60,000 ఎకరాలు దెబ్బతినినై. వర్షాలు లేనందువల్ల, వాతావరణంలో తేమ లేనందువల్ల రాబిపైరుల స్థితి నిరుత్సాహకరంగా వున్నదని కూడ ఈ అధికార ప్రతినిధి తెలియచేశారు.

ప్రధానికి ఘనంగా సన్మానం

రాజమండ్రిలో సన్నాహాలు

రాజమండ్రి, నవంబరు 6 : ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈనెల 20వతేదీన ఇక్కడకు వచ్చినప్పుడు ఘనంగా సన్మానం చేయడానికి సన్నాహాలుచేసే నిమిత్తమై, తూర్పు గోదావరిజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బలుసు సత్యనారాయణరావు అధ్యక్షులుగా, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల రాష్ట్ర శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు తదితర ప్రముఖులు, సభ్యులుగాను ఒక సన్మాన సంఘం ఏర్పాటయింది. రక్షణ నిధికి, ఆగిన మొత్తము సేకరించి ప్రధానికి బహూకరించవలెననికూడ ఒక తీర్మానం జరిగింది. సెంట్రల్ రైలు ఉద్యోగుల క్వార్టర్స్ సమీపంలో సుమారు 20 ఎకరాల విశాల ప్రదేశంలో బహిరంగ సభను ఏర్పాటుచేయుటకు నిర్ణయించారు.

కృష్ణాడెల్టా దాన్యా వైతు మహాసభ వాయిదా

బందరు, నవంబరు 7: దుంగభద్రయందు ఎంత ప్రమాణంలో నీరు విడుదలయ్యేదీ తేలియక, ఈ 9 వ తేదీన జరుగవలసిన దాన్యారైతుమహాసభ వాయిదా పడినదని కృష్ణాడెల్టా రైతుసంఘాలు తెలియచేశారు.

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు నీటి సరఫరా సమంగా ఇచ్చే ప్రశ్నకంటే ముందు పళ్ళ సమస్యకు పరిష్కారం చేయవలసి తెలియజేస్తారు.

డ్రిల్లింగ్ యంత్రాలు: బంగారం

ఆంధ్ర రైతుల సంసిద్ధత

న్యూఢిల్లీ, నవంబర్ 7: ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ పంటల స్థితి సరిగా లేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కాంగ్రెస్ కార్యవర్గానికి తెలియ జేశారు. డెల్టా ప్రాంతాలలో ఉత్పత్తి సంతృప్తికరంగానే ఉండవచ్చునట. ఫీసెల్ నూనె మీద రైతులకు సబ్సిడీ యిచ్చి, తగిన ప్రత్యామ్నాయాలని కోరారట. బావుల త్రవ్వడానికి డ్రిల్లింగ్ యంత్రాల కొరతవల్ల కొంత రైతులు డ్రిల్లులు పన్నులు చేస్తే బంగారం ఉన్నదానికి కూడా సిద్ధపడుతున్నారని కార్యవర్గానికి తెలియ జేశారు.

—:o:—

రవాణాసంస్థ బడ్జెట్

ప్రభుత్వానికి సమర్పించే పద్ధతిపై నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 7 : 1958 రోడ్డు రవాణా సంస్థ నిబంధనలను సవరించటంద్వారా రోడ్డు రవాణా సంస్థ బడ్జెట్‌ను రాష్ట్రప్రభుత్వానికి సమర్పించేందుకు అనుసరించవలసిన పద్ధతిని నిర్ణయించటం జరిగింది.

సవరణ ఇలా పేర్కొన్నది : "ఏటా జనవరి మాసంనాటికి బడ్జెట్ అంచనాలు తయారుచేసి, రోడ్డు రవాణా సంస్థ ముందు ఉంచాలి. రవాణా సంస్థ వాటిని ఆమోదించిన మీదట జనవరి 15వ తేదీలోగా ఆ అంచనాలను రాష్ట్రప్రభుత్వానికి పంపాలి. రాష్ట్రప్రభుత్వం వాటిలో మార్పులు చేయదలిస్తే, మార్చి 1వ తేదీలోగా ఆమోదించాలి.

"ఈ విధంగా సవరణలకు లేదా మార్పులకు లోనై ఆమోదించబడిన బడ్జెట్టే, ఏటా ఆర్థిక సంవత్సరానికి రవాణా సంస్థ బడ్జెట్ అవుతుంది. దానిని రవాణా సంస్థ మెహరు తోనూ, అధికారుల సంతకాలతోనూ జారీ చేస్తారు. బడ్జెట్ ప్రతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మార్చి 15వ తేదీలోగా అందజేయటం జరుగుతుంది.

కాశ్మీర్ లో 2½ లక్షల మంది నిర్వాసితులు

పాకిస్తాన్ దురాక్రమణ ఫలితం

జమ్మూ, నవంబర్ 8 : పాకిస్తాన్ దురాక్రమణ ఫలితంగా జమ్మూ, కాశ్మీర్‌లో మొత్తం రెండున్నర లక్షలమంది నిర్వాసితులైనారని రాష్ట్రపునరావాసశాఖ మంత్రి శ్రీ త్రిలోచనసింగ్ ప్రకటించారు.

వీరిలో లక్షన్నర మంది ప్రస్తుతం శత్రు ఆక్రమణలో ఉన్న చాంబ్, జౌరియన్ రంగానికి చెందినవారు. మిగిలిన వారు పాకిస్తాన్ దోపిడీ దుర్భర్యలకు, శత్రుబలాల శతఘ్ని కాల్పులకు బాగా గురి అయిన రాజౌరి—పూంచ్ రంగాలకు చెందినవారు.

శ్రీ దత్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ ఈ నిర్వాసితులందరికీ వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సహాయం, పదుపాయం కల్పించడం జరుగుతున్నదని, పాక్ అక్రమణ దారులను గెంటివేసిన ప్రాంతాలకు ప్రజలు ఇప్పుడు తిరిగి వెడుతున్నారని వివరించారు.

పస్తుత్తాలకు తిరిగి వెడుతున్న వారికి 15 రోజులకు సరిపడే ఆహార పదార్థాలు, కొంత రొక్కం ఇస్తున్నారనీ, వారి ఇళ్ళకు చేరిన మీమట అదనంగా మరి 200 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వారు తిరిగి తమ ఇళ్ళను నిర్మించుకోవటానికి, పశువులను కొనుక్కోవటానికి కూడా సహాయం చేయటం జరుగుతుందనీ, వ్యవసాయాన్ని సాగించేందుకై ఈ నిర్వాసితులను వారి ప్రాంతాలకు పంపటం జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

నిర్వాసితులకు హోంగార్డ్ దళాలు, పోలీసు, తదితర శాఖలలో ఉద్యోగాలు కల్పిస్తున్నారనీ, పిల్లలకు ఈ శిబిరాల్లో విద్యా సౌకర్యాలు ఏర్పరచటం జరుగుతున్నదనీ ఆయన వివరించారు.

పేరు మార్పు

కమర్షియల్ టాక్సు ఆఫీసు నెం II పార్కురోడ్, విజయవాడ—1 నందు ఫ్యూస్ పని చేయుచు డోర్ నెం. 24—13—21, సెనగసెట్టివారి వీధి, భావాజీపేట, విజయవాడ—3నందు నివసిస్తూ (లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ నెం. V. విజయవాడ టౌన్, విజయవాడ తాలుక, కృష్ణా జిల్లా) ముక్కొల్లు శ్రీరామయ్య కుమారుడైన ముక్కొల్లు లక్ష్మణ్యం (36 సంవత్సరముల వయసు) నా పేరును ముక్కొల్లు చినతిరుపతి గా మార్చుకొనదలచియున్నానని ప్రకటిస్తున్నాను.

జలుబు?

పెప్సా

శీఘ్రముగా నివారణ నిచ్చును!



ఒప్పు తిన్నట్లు అలుబుడు, గొంతుగ నొప్పి మరియు బ్రోంకైటిస్‌ను... శీఘ్రముగా శమన పరచి నివారణ చేయును, అది పిల్లలకుకూడ మరకలేనిది,

అన్ని ఆపరల్ స్టోర్స్ వద్ద మరియు కెమిస్టులవద్ద లభించును.

మద్రాస్ స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ మోతీ & కంపెనీ, 114, గోవిందప్పనాయక్ వీధి, పి.బి. నెం. 1902, మద్రాసు—1.

ఎన్‌బిసి బేరింగులు

పరిశ్రమల, రవాణా సాధనాల వేగాన్ని హెచ్చిస్తాయి



ఏలనన

ఎన్‌బిసి బేరింగులు

* హెచ్చు తగ్గులు లేకుండా చేయబడ్డాయి
* జాతీయ పద్ధతిని నాణ్యతను పరీక్షించి మరీ చేయబడ్డాయి
* శ్రేష్ఠమైన కార్బన్ క్రోమ్ స్టీలుతో చేయబడ్డాయి
* మంచి, దృఢమైన డిజైన్

ఉత్పత్తిచేయువారు: నేషనల్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. (బేరింగ్ డివిజన్) జైపూరు

పేర్పు ఆఫీసులు : ఇండియా ఎస్టేట్స్ బిల్డింగ్, కలకత్తా-1, 4/3, ఎస్ప్లనేడ్, 12.ఎ, పోర్టుహౌస్ రోడ్, బ్యాంకర్ చిక్కపేషన్, బొంబాయి, ఎ.337, డిఫెన్స్ కాలనీ, న్యూ ఢిల్లీ, అమృతసర్, 56, మహిత రోడ్, అమృతసర్, 19-20, వెస్ట్ పెరియస్వామి రోడ్, ఆర్.ఎస్. పురం, కోయంబత్తూర్.

మీ శవ్యత్తుకు, మీ దేశ శవ్యత్తుకు—జాతీయ రక్షణ పత్రాలను కొనండి.

మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు, గుజరాత్ రాష్ట్రములకు ముఖ్య డీలర్లు

కళింగ కార్పొరేషన్

28, ఉపోలో వీధి, బొంబాయి-1

* * ఆకాశవాణి * *

బుధవారం; నవంబరు 10

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 లలిత సంగీతం 7.30 కమలారాఘవన్ 7.45 వయొలిన్ 8.15 సంకీర్తనం 8.30 వేణువు.
మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.30 మహిళాసమాజం 2.20 వయొలిన్.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 పద్యపఠనము 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషము 7.30 చిత్ర కదంబం 7.45 కాలచక్రం— మన కర్తవ్యం 8.00 నాటిక 8.30 మధుర సంగీత 9.45 వయొలిన్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప (265.5 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.30 నుండి రా. 8.30 వరకు

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 వాద్యగోష్ఠి.
మ. 12.30 ఎ వరె 2.00 గానమధు.
సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 11.45 ఎ వరె 9.45 వేణువు 10.15 క్షేత్రయ్య పదాలు 10.36 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్ వరె 7.30 సంగీత శిక్షణ 7.45 శ్రీమతి పి. జయలక్ష్మి రావు 8.30 హైదరాబాద్ వరె.
మ. 11.45 పాటశాలలకు 12.15 వార్తలు వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్ వరె 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషము 7.30 వివిధభారతి లిలే 7.30 భారత లిపుల కథ 7.40 ఈ వెలపాట 7.45 వాద్యబృందం 8.00 నాటిక 9.45 లలిత సంగీతం 10.00 శ్రీమతి పి. జయలక్ష్మిరావు 10.35 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 మంగళగానం 6.05 గాత్ర సంగీతం 6.45 లుదిస్పిదాన్ 7.00 వేణువు 7.15 త.వా. 7.30 సంగీతాలాపనం 8.15 క్లారినెట్ 9.00 చిత్రగానం 9.30 ఎం. కణ్ణన్ 10.00 గాత్ర సంగీతం 10.30 వివిధభారతి లిలే 10.55 అం.వా. 11.0 వివిధభారతి లిలే 11.55 ప్రాంతీయ శెయిదిగల్.
మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 పాటశాలలకు 1.00 స్త్రీలకు 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త.వా. 2.10 గోటు వాద్యం 2.30 వివిధభారతి లిలే.
సా. 5.30 పి. లలితాశాస్త్రి : వయొలిన్ 6.05 ప్రాంతీయ శెయిదిగల్ 6.20 గీతమంజరి 7.00 చిత్రగానం 7.15 త.వా. 7.30 వ్యవసాయిక దాయలు 8.00 సుబ్రదిదన్ మిదాల్ 8.15 ఎం. కణ్ణన్ 8.30 శ్రోలు బోరు పాటలు 9.15 వయొలిన్ 9.30 జనగణమన 9.40 రేడియో శెయిదిమలర్ 10.00

మద్రాస్ బి

(211.3 మీటర్లు)

ఉ. 6.30 మంగళ గానం 6.25 ఎ వరె 6.45 ఎ వరె 7.15 సంగీతమం జరి 7.30 ఎ వరె.
మ. 12.30 ఎ వరె 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధుర సంగీతం.
సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వి. లలితాశాస్త్రి: వయొలిన్ 7.15 చిత్రగానం 7.30 [illegible] 8.00 నిధి 8.30 వాద్య గోష్ఠి 9.45 ఎ వరె 10.35 జనగణమన.

ముఖ్య ప్రకటన

జి. ఎస్. మాండిడీప్ పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిహోర్ (మధ్యప్రదేశ్)

MANDIDEEP PAPER MILLS PRIVATE LTD. MARK OF QUALITY PAPER

తయారుచేయునవి

* వైట్ ప్రింటింగ్ * క్రీమ్‌వైట్ * కంట్రీ ప్రింటింగ్ * లెథర్ * బాండ్ * మానిఫోల్డ్ * ఆఫ్‌సెట్ * కార్బ్రిజ్ * డూప్లికేటింగ్ పైప్‌రైటింగ్ * కవర్ పేపర్ & పల్ప్ బోర్డ్స్

ఇండియాకంతటికి తమ సోల్ సెల్లింగ్ ఏజంటుగా

ది మాండిడీప్ పేపర్ సేల్స్ ఏజెన్సీస్
164, రాణిపురా మెయిన్‌రోడ్డు, ఇండోర్-2.

వారిని నియమించితిమని ప్రకటించ సంతసించుచున్నారు.

ఆసక్తి గలవారు ప్రాంతీయ లేక నగరముల ప్రాతినిధ్యము పొందుటకు మా సోల్ సెల్లింగ్ ఏజెంట్లతో సంప్రదింప గోరదమైనది.

కెంప్‌వారి తామర మందు

చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28

maa. KC-4186 TEL

* * క్రీడారంగం * *

డేవిస్‌కప్ టెన్నిస్:

ఫైనల్స్‌లో భారత్‌పై స్పెయిన్ గెలుపు

బార్సిలోనా, నవంబరు 8 : ఇక్కడ జరిగిన అంతర్ మండల డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్స్ పోటీలో స్పెయిన్ బట్టి నిన్న భారత జట్టును 3—2 మ్యాచ్‌లతో వోడించి ఆస్ట్రేలియాతో పోటీ చేసే అర్హతను సంపాదించుకున్నది.

నిన్న జరిగిన సింగిల్స్ పోటీలో స్పానిష్ ఆటగాడు మాన్యుయల్ సంతానా, భారతీయ ఆటగాడు రామనాథన్‌కృష్ణన్‌ను 6—3 6—3, 6—3 గేములతో అవలీలగా వోడించాడు.

మరొక సింగిల్స్ ఫైనల్స్‌లో భారతీయ ఆటగాడు జైదీప్ ముఖర్జీ, స్పానిష్ ఆటగాడు జువాన్‌గిబర్ట్‌పై 4—6, 7—5, 6—2, 3—6, 6—4 గేములలో విజయాన్ని సాధించాడు.

స్పెయిన్ ఎవ్వెనెలో ఆస్ట్రేలియాలో డేవిస్ కప్ ఛాలెంజ్ రవుండ్ పోటీలో పాల్గొంటుంది.

క్వీన్స్‌లాండ్